

ధర్మించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

నీటి పంపకాలపై కృష్ణా ట్రైబ్యునల్‌లో విచారణ వాయిదా

హైదరాబాద్,జూలై 15 (వార్తాప్రభ) : తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై కృష్ణా ట్రైబ్యునల్‌లో విచారణ జరిగింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో తాజా అఫిడవిట్ వేసేందుకు ఏపీ ప్రభుత్వం సమయం కోరింది. అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ట్రైబ్యునల్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు 4 వారాల గడువునిస్తూ తదుపరి విచారణను ఆగస్టు 28, 29కి వాయిదా వేసింది.

సంపుటి : 23 | సంచిక : 120 | ది.16-7-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

ప్రభుత్వ టెర్రరిజంతో భూములు, గనులు, ఎర్రచందనం మింగేశారు

గత ప్రభుత్వంలో జరిగిన సహజవనరుల దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు

- ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారమే రూ.35 వేల కోట్ల విలువైన 1.75 లక్షల ఎకరాలు కబ్జా
- సహజ వనరులు, ప్రజలు, ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న ఏ ఒక్కరినీ వదలం
- భూ రీసర్వే పేరుతో పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపై బొమ్మలకు రూ.653 కోట్లు తగలేశారు
- గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేను నిలిపేస్తున్నాం
- ఫారెస్ట్ సిబ్బంది, నిఘాను తగ్గించి ఎర్రచందనం కొల్లగొట్టారు
- యజమానులను బెదిరించి క్వారీలను లాక్కున్నారు
- ప్రజలు, బాధితులు ధైర్యంగా వచ్చి గత ప్రభుత్వ భూదోపిడీ, ఆగడాలపై ఫిర్యాదులు చేయండి.
- నాటి ప్రభుత్వ భూదోపిడీ, అక్రమాలు, కబ్జాలపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు
- అడ్డులేని దోపిడీ కోసమే మైనింగ్ శాఖ మంత్రికే అటవీ శాఖను కేటాయింపు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలోని అన్ని రకాల సహజ వనరులను గత వైసీపీ ప్రభుత్వం సర్వం దోచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఉగ్రవాద చర్యలతో ఇష్టానుసారంగా భూములు, గనులు, ఎర్రచందనం, అటవీ సంపదనంతా దోచేశారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోపిడీకి పాల్పడ్డ ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వెలగపూడి సచివాలయంలో సోవ-ఎవారం సహజ వనరుల దోపిడీపై సీఎం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....“గత ప్రభుత్వం పంచ భూతాలను సైతం మింగేసింది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ కుంభకోణ జరిగింది. ఖనిజ సంపద, అడవులను ఇష్టానుసారంగా ధ్వంసం చేశారు. మాకు అందిన రికార్డుల ప్రకారం కంటే ఎక్కువగానే దోపిడీ జరిగింది. ఆర్థిక ఉగ్రవాదులందరూ వినూత్నంగా దోపిడీ పంథాను ఎన్నుకున్నారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరు, తిరుపతిలో జరిగిన సహజవనరుల దోపిడీ ఒక కేస్ స్టడీ. ఇళ్ల స్థలాల పేరుతో ఇష్టానుసారంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ముందుగానే భూములు గుర్తించి వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటికి రెండింతలు ధర నిర్ణయించుకుని ప్రభుత్వానికి విక్రయించారు.

అమరావతి,జూలై 15 (వార్తాప్రభ) : 26 జిల్లాల్లో వైసీపీ కార్యాలయాలకు స్థలాలు కేటాయించుకుని ప్యాలెస్ లు కట్టుకున్నారు. ఐదేళ్ల పాటు ప్రజాస్వామ్యానికి గంతలు కట్టారు. అసైన్డ్ భూములను ఇష్టా రీతిని అనర్హులకు కేటాయించుకున్నారు. భూ సర్వే పేరుతో భూముల సరిహద్దులను మార్చారు. వైసీపీ భూ దోపిడీకి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం పరాకాష్ట...భూమ్మీద హక్కులు లేకుండా చేయడానికి ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు.

విశాఖపట్నంలో కబ్జాలు...భూ దందాలు.. విశాఖలో రామానాయుడు స్టూడియోకు ఇచ్చిన భూమిని అక్రమంగా రెసిడెన్షియల్ క్లాసిఫికేషన్ చేసి వాటా కొట్టేయాలని చూశారు..ప్రస్తుతం ఆ వివాదం సుప్రీం కోర్టులో ఉంది. విశాఖలో రామానాయుడు స్టూడియోకు నేనే గతంలో భూమలు ఇచ్చాను. హైదరాబాద్ తర్వాత విశాఖ షూటింగ్ లకు అనుకూలంగా ఉంటుందని కేటాయించాం. 12.51 ఎకరాల హయగ్రీవ భూమున్ని ఓల్డేజ్ హోం కు ఇస్తే దాన్ని విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కొట్టేయాలని చూశారు. శారదాపీఠానికి ఎకరాల రూ.లక్షకే 15 ఎకరాలు అందించారు. షాఫీ హియరింగ్ క్యారీకి ఒక్కో ఎకరా రూ.15 కోట్లు విలువ చేసే భూమిని ఉచితంగా ఇచ్చారు. ప్రభుత్వ భూములను సొంత సొమ్ములా దానంగా ఇచ్చారు. దసపల్లా భూముల్లో కూడా అక్రమంగా అపార్ట్ మెంట్లు నిర్మించారు. మాజీ ఎంపీ ఎంవీవీ ఎన్.కే హౌసింగ్ కంపెనీకి 10.57 ఎకరాలు కేటాయించి 0.96 శాతం వాటా లబ్ధిదారులకు ఇచ్చారు. ఎంవీవీ బిల్డింగ్స్ అనుమతి ఇచ్చి రూ.65 కోట్ల విలువ చేసే టీడీఆర్ బాండ్లను జారీ చేసి కుంభకోణానికి పాల్పడ్డారు.

ఒంగోలు, తిరుపతిలో కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంతం.. ఒంగోలులో రూ.101 కోట్లు విలువ చేసే ఆస్తులను కొట్టేశారు. ప్రభుత్వ, ఖాళీ భూములకు తప్పుడు పత్రాలు సృష్టించి కాజేశారు. ఈ దందాలో 77 మంది నిందితులు తేలారు. భూముల్లో వైసీపీ జండా పెట్టేసి కాజేశారు. తిరుపతిలో మరో విచిత్రమైన పరిస్థితి ఉంది. ఆఖరికి మఠం భూములను కూడా దోచేశారు. తిరుచానారులో 4.5 ఎకరాలు, మంగళంలో 27.14 ఎకరాలు, దామినీడులో 3.32 ఎకరాలు, చిగురువాడలో 1.33 ఎకరాలు, సూరప్పకసంలో 12.69 ఎకరాలు, కోటమంగళంలో 15.28 ఎకరాలు, దుర్గసముద్రంలో 7.98 ఎకరాల చొప్పున ఇలా...కాలువ, ప్రభుత్వ భూములు కొట్టేశారు. కాలువ పోరంబోకు, కుంట పోరంబోకు, ల్యాండ్ సీలింగ్ భూములను కూడా వదలకుండా దోచేశారు. చిత్తూరు జిల్లాలో 982 ఎకరాలు కొట్టేశారు. 22 ఏ జాబితా నుండి తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాల అసైన్డ్ భూములకు ఎసరు.. ఇళ్ల పట్టాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 10 వేల ఎకరాలు బలవంతంగా లాక్కున్నారు. పేదలకు పెత్తందారులు అంటూ చెప్పిన పెద్ద మనుషుల పేదల భూములు కొట్టి వారి పొట్ట గొట్టారు. అసైన్డ్ భూమి ఒకసారి కేటాయించాక వారి నుండి తిరిగి తీసుకోవాలంటే పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ బలవంతంగా లాక్కున్నారు. ఆవ భూముల్లో కూడా దోపిడీ జరిగింది. అవి ఇంటి స్థలాలకు పనికిరావని తెలిసినా కేటాయించారు. లెవలింగ్ పేరుతోనూ దోచుకున్నారు. ఇళ్ల స్థలాలకు గుడివాడలో 256 ఎకరాలను రూ.185 కోట్లకు కొనుగోలు చేశారు. కేసరపల్లిలో 73 ఎకరాలను రూ.51 కోట్లకు కొనుగోలు చేశారు. ఉన్న మార్కెట్ రేటు కంటే 5 రెట్లు ఎక్కువ ఇచ్చారు. వర్షాల సమయంలో సీ కోస్ట్ లో మ్యాంగ్రోవ్ ఉపయోగపడుతుంది...వాటిని కూడా ధ్వంసం చేయాలని చూశారు. వైసీపీ కార్యాలయాలకు భూములు కేటాయించడం కోసం జీవో నెంబర్ 340 తీసుకొచ్చారు. దీని ద్వారా 2 ఎకరాల చొప్పున 33 ఏళ్లకు లీజుకు ఇచ్చారు. రాష్ట్రం మొత్తంగా రూ.300 కోట్ల విలువ చేసే 40.78 ఎకరాల భూమిని వైసీపీ పార్టీ కార్యాలయాలకు అప్పనంగా కేటాయించుకున్నారు. కనీసం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారు. తాడేపల్లిలో ఇరిగేషన్ భూమిలో అనుమతి లేకుండా నిర్మించారు. అక్రమంగా పార్టీ కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నారంటే బెదిరిస్తారు...రౌడీయిజం చేస్తారు.

అనర్హులకు అప్పనంగా 8,086 ఎకరాలు.. రాష్ట్రంలో పేదలకు చెందాల్సిన 8,086 ఎకరాల భూమిని అనర్హులకు అప్పనంగా రాయించేసుకున్నారు. కడప జిల్లాలో 3,357 మందికి 5796 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 856 మందికి 1,145 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 3,471 మందికి 5,554 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 84 మందికి 103.15 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 318 మందికి 483 ఎకరాలు..ఇలా మొత్తంగా 8,086 ఎకరాలను కేటాయించుకున్నారు. దీని విలువ రూ.13 వందల కోట్లు ఉంటుంది. అసైన్డ్ ల్యాండ్ అంటేనే పేదలకు రక్షణగా ఉంటుంది...ఒకరు రాసుకున్నా...రాయించుకున్నా చెల్లదు. కానీ పెద్ద ఎత్తున అసైన్డ్ భూములు తక్కువ ధరకు కొనుగోలు చేశారు. అధికారులను బెదిరించి ఫ్రీ హోల్డ్ చేశారు. ఇలాంటి భూములను పట్టాలు చేసుకున్న వారు జైలుకు వెళతారు.

బీసీ రిజర్వేషన్ల పెంపు పై కార్యాచరణ ప్రణాళిక

● పంచాయతీ ఎన్నికలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై 15 (వార్తాప్రభ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. కర్ణాటకలో 2015 లో, బిహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్ తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విషయాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మారోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రాతి క్వారీలో ముగ్గురు కార్మికులు దుర్మరణం

● క్వారీ పైనుంచి పెద్దమత్తం లో రాతి బండలు జారి కింద డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికులపై పడిన వైనం ● బోల్డర్స్,పెద్ద పెద్ద రాతి బండల కింద నలిగిపోయిన కార్మికులు ●మృతి చెందిన కార్మికులలో ఇద్దరు వలస కార్మికులు.ఒకరిది జి.కొండూరు మండలం చెర్వుమాధవరం గ్రామం ● కనీస వసతులు లేకుండా క్వారీల్లో దుర్భర జీవితాలను గడుపుతున్న కార్మికులు

కంచికచర్ల, జూలై 15 (వార్తాప్రభ) : రాతి క్వారీలో డ్రిల్లింగ్ వర్క్ చేస్తున్న ముగ్గురు కార్మికులపై ఆ క్వారీ పైనుంచి పెద్ద మొత్తంలో రాతిబండలు జారి పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడకక్కడే మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, పరిటాల గ్రామ శివారు ఓ రాతి క్వారీలో సోమవారం చోటుచేసుకుంది.సేకరించిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం చెర్వుమాధవరం గ్రామానికి చెందిన బత్తుల చంద్రం కుమారుడు బత్తుల దుర్గారావు(19) కంపర్షన్ ట్రాక్టర్ ద్వారా రాతిక్వారీలలో డ్రిల్లింగ్ వర్క్ చేస్తూ ఉంటాడు.ఈ క్రమంలో దుర్గారావు క్వారీ లో డ్రిల్లింగ్ వర్క్ నిమిత్తం ఒరిస్సా రాష్ట్రం నుంచి వలస వచ్చి జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలోని బాపూజీ కాలనీలో నివాసముంటున్న సున్నం బీబీ నాయక్ (40),చెవుటూరు గ్రామ శివారు ఓ రాతి క్వారీ ఏరియాలో నివాసముంటున్న బాగేల్ రాందేవ్(36) లను సోమవారం పరిటాల వద్ద ఓ రాతి క్వారీలో పనికి తీసుకువెళ్ళాడు. ముందురోజే ఈ క్వారీలో బ్లాస్టింగ్ లు జరిగాయనీ, బ్లాస్టింగ్ చేయగా క్వారీ కింద పడిన పెద్ద పెద్ద రాతిబండలను ముక్కలుగా చేసేందుకు దుర్గారావు,బీబీ నాయక్, బాగేల్ రాందేవ్ లు కంపర్షన్ ట్రాక్టర్ ద్వారా డ్రిల్లింగ్ చేస్తుండగా అదే సమయంలో క్వారీ పైనుంచి పెద్దమత్తం లో బోల్డర్స్, పెద్ద రాతి బండలు జారి కింద డ్రిల్లింగ్ చేస్తున్న ముగ్గురు కార్మికులు(దుర్గారావు,బీబీ నాయక్, బాగేల్ రాందేవ్)లపై పడిపోవడంతో ఆ పెద్ద రాతిబండల కింద నలిగిపోయి ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడు బీబీ నాయక్ కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. బాగేల్ రాందేవ్ కు భార్య పాప ఉన్నారు.

క్వారీల్లో కార్మికుల ప్రాణాలకు భద్రత ఏది..? రాతి, గ్రావెల్ క్వారీలలో కార్మికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయింది. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు రాతి క్వారీలలో పనిచేస్తూ ప్రమాదాలకు గురై తమ ప్రాణాలు కోల్పోతున్నారు.క్వారీలలో ఏమాత్రం తమకు భద్రత లేకుండాపోయిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఎంతోమంది కార్మికులు పలు క్వారీలలో ప్రమాదవశాత్తు ప్రాణాలు వదిలిన సంఘటనలు లేకపోలేదు.ఏయే క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి? నిబంధనలకు లోబడి ఉన్నాయా? క్వారీలలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి భద్రతా చర్యలు తీసుకున్నారు?కార్మికులకు యాజమాన్యం కనీస మౌలిక సదుపాయలు కల్పిస్తున్నారా? ఏయే క్యాంప్ లో ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారు? అనే దానిపై సంబంధిత అధికారులు పట్టించుకోవ డం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నా యి.ఇప్పటికే చాలాచోట్ల క్వారీలను సర్కార్ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నట్లు తెలిసింది.అనుమతులు లేకపోయినా రాతి క్వారీలలో క్వారీల యాజమాన్యం రిగ్ బోర్లు వేస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.అయినా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవ డం పట్ల స్థానిక ప్రజలు పలు అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రాతి, గ్రావెల్ క్వారీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్ష్ శుక్లా ను కలిసిన ఏపీఎంపీఏ రాష్ట్ర నాయకులు

విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) : సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి హిమాన్ష్ శుక్లాను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ.పీ.ఎం.పీ.ఏ. రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, కృష్ణాజిల్లా అధ్యక్షులు అల్లాడ రామాంజనేయులు, నాయకులు కోట రాజా, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో ముకేష్ కుమార్ మీనా భేటీ

అమరావతి, జూలై 15 (వార్తాప్రభ) : రాష్ట్ర గనులు & ఎక్సైజ్ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా సోమవారం ముకేష్ కుమార్ మీనా బాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను సచివాలయంలోని మూడవ బ్లాక్ మొదటి అంతస్తులోని ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా మీనా కలిశారు. ఆయా శాఖలకు సంబంధించి పలు కీలక విషయాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.

పోలీస్ వారి ప్రకటన

A-6: గంటా రామ స్వామి తండ్రి గోపాలం, వయస్సు 51 సం,కులం పెద్దింటి గొల్లలు, శావల్యాపురం గ్రామం, గుంటూరు జిల్లా అను మీరు CR.NO 112/2005 U/S 395,412 IPC OF NUZVID RURAL P.S Vide PRC NO 19/2011 మరియు A1: పాల లక్ష్మీ పతి తండ్రి రామ స్వామి, 30 సం, పెద్దింటిగొల్లలు, షరీస్ నగర్, కర్నూల్ A4: గంటా రామ స్వామి తండ్రి గోపాలం, వయస్సు 51 సం, కులం పెద్దింటి గొల్లలు, శావల్యాపురం గ్రామం, గుంటూర్ జిల్లా A6: పాల సింహాద్రి తండ్రి బాల కోటయ్య, 32 సం, పెద్దింటి గొల్లలు, షరీస్ నగర్, కర్నూల్ అను మీరు CR.NO 132/2005 U/S 395,412 IPC OF NUZVID RURAL P.S Vide PRC NO 20/2011 on the file of HONOROUBLE 1 ST ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT, NUZVID కేసు లో ముద్దాయిలుగా వుండి కోర్ట్ నకు హాజరు కానందున కోర్ట్ వారు మీ మీద నాన్ బైలబుల్ వారెంట్ జారీ చేసి వున్నారు. మీరు ఎక్కడ ఉంటున్నది తెలియనందున జమిను దారులకు నోటీసు లు జారి చేసి అనంతరం ది 12.07.2024 న proclamation ప్రొసీడింగ్స్ ఆర్డర్ HONOROUBLE 1 ST ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT,NUZVID వారు జారి చేసి యున్నారు. ఇందు మూలంగా మీకు తెలియ చేయునది ఏమనగాది. 16.08.2024 లోపు HONOROUBLE 1 ST ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT, NUZVID కోర్ట్ వారి వద్ద హాజరు అయి సమాదానం చెప్పుకోవలసిందిగా తెలియచేయదమైనది. అట్లు హాజరు కాని యెడల కోర్ట్ వారు మీరు ప్రకటించిన నేరస్తుడిగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేస్తారు అని తెలియచేయదమైనది.

SUB-INSPECTOR OF POLICE
NUZVID RURAL P.S
ELURU DISTRICT.

వార్తాప్రభ - పంచాంగం

16-7-2024 మంగళవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : దశమి రా.8.34 వరకు

నక్షత్రం : విశాఖ రా.2.14 వరకు

వర్జ్యం : ఉ.6.31 - 8.14 వరకు

దుర్ముహూర్తం : ప.8.15-9.07 వరకు

రాహుకాలం : మ.3.24 - 5.01 వరకు

మంచి సమయం : లేదు

సూర్యోదయం : 5.39కి

సూర్యాస్తమయం : 6.39కి

సూత్ర ఎగ్జిబిషన్ ప్రారంభం

విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) : ప్రముఖ ఫ్యాషన్ ప్రియుల డెస్టినేషన్ సూత్రా ప్రదర్శన మరియు అమ్మకాల ఎగ్జిబిషన్ సోమవారం ప్రారంభించినట్టు సూత్ర ప్రతినిధి ఉమేష్ తెలిపారు. ఈసారి సూత్రా రాఖీ తేజ్ కొరకు దేశం నలుమూలల నుండి విశిష్టమైన డిజైనర్స్ ను విజయవాడ తీసుకువచ్చిందన్నారు. ఈ ఎగ్జిబిషన్ సోమ, మంగళవారం జూలై 16 వ తేదీ వరకు రెండు రోజుల పాటు నగరంలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. సూత్రా ఎగ్జిబిషన్ నందు వేలాది రకాల దుస్తులు, ఆభరణాలు, సౌందర్య సాధనాలు, గృహ అలంకరణ సామగ్రి, గిఫ్ట్ వస్తువులు, ఉపకరణాలు మొదలనవి ప్రదర్శిస్తామన్నారు. రాబోయే రాఖీ & తీజ్ సీజన్ కోసం ప్రత్యేక ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకు వచ్చామని, ఎగ్జిబిషన్ కి ప్రవేశం ఉచితమన్నారు. యూబీ ట్రెండ్జ్, తపస్వి డిజైనర్, లక్నోవి కుర్తీస్ & ప్లాజో, కలర్స్ ఫ్యాట్, వీమ దిలీప్, ధాత్రే డిజైనర్లు, ఎకోలక్స్ ల్యాబ్ గ్రోస్ డైమండ్ జ్యువెలరీ, ఆక్సికా జ్యువెల్స్, పైన్ బోటిక్, లక్ష్మి హోమ్ ఫ్యాబ్రిక్స్, షాజ్ కలెక్షన్, హెర్బాళి ఆభరణాలు, పండోర ఆర్ట్ జ్యువెలరీ, కష్వీ చేనేత, మహిళల ఫ్యాషన్, టప్పర్వేర్ తదితర సంస్థలు పాల్గొంటాయి అన్నారు. ముంబాయి, ఢిల్లీ, కోల్ కతా, నాగపూర్, రాయపూర్, బనారస్, ఉజ్జయిని, భోపాల్, గోవా, బెంగుళూరు మొదలైన నగరాల నుండి సేకరించిన లైఫ్ స్టయిల్ బ్రాండ్లు ఈ ప్రదర్శనలో అందిస్తున్నట్లు తెలిపారు.

వార్తాప్రభ - రాశిఫలాలు

12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

మేష రాశి ఫలితాలు.. ఈ రాశి వారిలో ఉద్యోగులు ఈరోజు కార్యాలయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ఉన్నతాధికారుల కోపానికి గురి కావాల్సి వస్తుంది.

వృషభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారిలో వ్యాపారులు చాలా కష్టపడి పని చేయాల్సి రావొచ్చు. మీకు పని భారం పెరగొచ్చు. అయితే మీ శ్రమకు తగిన ఫలితాలొస్తాయి.

మిథున రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారిలో ఉద్యోగులకు కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. వ్యాపారులు అనేక రంగాల్లో పరిష్కారాలను కనుగొంటారు.

కర్కాటక రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు సామాజిక రంగంలో విజయం సాధిస్తారు. స్నేహితులను కలవడం వల్ల కూడా మీ ఒత్తిడి తగ్గుతుంది.

సింహ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు ఎవరైనా తెలియని వ్యక్తులతో లావాదేవీలు చేయాలనుకుంటే, సమయం అనుకూలంగా ఉండదు.

కన్య రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు తమ కుటుంబంలో కొన్ని శుభ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

తులా రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు సమాజంలో గౌరవ, ప్రతిష్టలు పెంచుకునే అవకాశం ఉంది.

వృశ్చిక రాశి ఫలితాలు.. ఈ రాశి వారిలో విద్యార్థులు ఈరోజు చాలా కష్టపడాల్సి వస్తుంది. మీ కష్టానికి తగిన ఫలితం పొందుతారు.

ధనస్సు రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు వాహనాన్ని ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వాహనం చెడిపోతే కొంత డబ్బు ఖర్చు అవుతుంది.

మకర రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు పెండింగ్ డబ్బులను అకస్మాత్తుగా పొందే అవకాశం ఉంది. ఈ కారణంగా మీ పెండింగ్ పనులను పూర్తి చేయగలుగుతారు.

కుంభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీ వైవాహిక జీవితంలో మిశ్రమ ఫలితాలొస్తాయి.

మీన రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారిలో విద్యార్థులకు ఈరోజు అనుకూలంగా ఉంటుంది. పోటీ పరీక్షల్లో పాల్గొనే వారు మంచి ఫలితాలను సాధిస్తారు. మీరు అన్ని రంగాల్లో అద్భుతమైన విజయాలను పొందుతారు.

టీడీపీ రాష్ట్ర నేత దాసు జన్మదినం సందర్భంగా అన్న వితరణ

కాకినాడ, జూలై 15 (వార్తాప్రభ) : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు పుట్టిన రోజు వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ దాసు పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటున్న ఎంతోమంది రోగులు వారి తాలూకు బంధువులకు అన్న వితరణ చేయడం చాలా ఆనందకరమన్నారు. దాసు ఇటువంటి తరహా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే వనమాడి కోరారు. వాసిరెడ్డి ఇంటి వద్ద అభిమానులు పెద్ద సంఖ్యలో రావడంతో రమణయ్య పేటలో ఉన్న ఆయన గృహం కోలాహలంగా మారింది. వాసిరెడ్డికి కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కాపు సామాజిక వర్గ నేతలు బావిశెట్టి ప్రసాద్, సిద్దు నూకరాజు, రామదేవు సీతయ్య దొర, పి శేతు మాధవ రావు, మాదారపు తాతాజీ, దొడ్డిపట్ల అప్పారావు, పామర్తి కోటేశ్వరరావు, రాజకుమారి, హైమావతి, భోగేశ్వరీ, దేవి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అవగాహన సదస్సు

కంకిపాడు,జూలై 15 (వార్తాప్రభ) : మండలంలోని కోలవెన్ను గ్రామ శివారు ప్రాంతమైన కోమటి గుంట లాకులు వద్ద విజయవాడ వారి ఐ. సి. ఏ .ఆర్ మరియు సి.ఐ.ఎఫ్.ఏ ప్రాంతీయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల సభ్యులకు చాప పిల్లల పంపకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిశోధన కేంద్రం ఇంచార్జ్,సీనియర్ సైంటిస్ట్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ చేప పిల్లలు చెరువులు వదిలే ముందు చెరువులు అగ్రికల్చర్ లైన్, జియో లైట్, బ్లీచింగ్ ఉపయోగాలు తదితర విషయాలు గురించి మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ముత్య అభివృద్ధి అధికారిని మంజూష మాట్లాడుతూ సహకార సంఘ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగపరచుకొని ఆదాయం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన కేంద్రం సిబ్బంది అజిత్ కేశవ్ చౌదరి, సొసైటీ ప్రెసిడెంట్ టి.సుదీప్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.!

కోడూరు, జూలై 15 (వార్తాప్రభ) : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోడూరు మండల ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రజలంతా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణంలో సీజన్ మారినప్పుడల్లా క్రిములు కూడా మారతాయన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, నీరు కలుషితం అవడం జరుగుతాయన్నారు. నీటి నిల్వలు వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు, కామెర్లు, వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. వాతావరణం మారినప్పుడల్లా చల్లగాలి తగిలినప్పుడు దగ్గు, జలుబు, గొంతులో ఇన్ఫెక్షన్, జ్వరంతో పాటు శరీరంలో కఫం తొందరగా బయటికి రాదు. కఫం లోపల ఉండటం వలన త్వరగా ఇన్ఫెక్షన్ చేరుతుంది. చిన్న పిల్లలు, వృద్ధుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండుట వలన అంటు వ్యాధులు (జ్వరాలు) ఎక్కువగా సోకే ప్రమాదం ఉంది. ప్రజలు సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండటానికి దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చిన నీరు త్రాగాలి. బయట ఆహారంకు దూరంగా ఉండి ఇంటిలో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. రోగ నిరోధక శక్తి పెరగటానికి సి విటమిన్ ఉన్న పండ్లు తీసుకోవాలి. సీజనల్ వ్యాధులకు సంబంధించి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని హెల్త్ సెంటర్ లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు.

సంతృప్తి చెందేలా పరిష్కరించాలి: జెసి.నపూర్

అమలాపురం,జూలై 15 (వార్తాప్రభ) : ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మెరుగైన రూపమే ప్రజా సమస్యల పరిష్కార వేదికని జిల్లా సంయుక్త కలెక్టరు ఎస్.నుపూర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ అందిన ఫిర్యాదులను అత్యంత నాణ్యత, ఖచ్చితమైన వివరణతో పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్జీదారులు నివేదించే సమస్యలను వారు సంతృప్తి చెందేలా త్వరితగతిన పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి విచ్చేసిన అర్జీదా రుల అర్జీలను జిల్లా సంయుక్త కలెక్టరు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో అర్జీదారుల నుండి సుమారుగా 160 అర్జీలు అందాయన్నారు.విభిన్న ప్రతిభావం తులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా ఐదుగురు వికలాంగులకు లాప్టాప్ లను పంపిణీ చేశారు. డిగ్రీ ఆపై విద్యను అభ్యసించుచున్న దివ్యాంగులకు ఉచితంగా ల్యాప్ట్ లను జిల్లా జాయింట్ కలెక్టరు వారి చేతుల మీదుగా బహుకరించారు. దివ్యాంగులు ఉన్నత చదువులు నిమిత్తం ఈ ల్యాప్ట్ లను ఉచితంగా అందించడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఈ నారాయణమూర్తి కార్పొరేషన్ చైర్మన్ వై శ్రీరామ్, జిల్లాస్థాయి అధికారులు డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, ఐ సి డి ఎస్ పి డి ఎం ఝాన్సీ రాణి, డిఇఓ ఎం కమల కుమారి డీఎస్ఓ ఏ పాపారావు, గ్రామ వార్డు సచివాలయం మోడల్ అధికారి కే భీమేశ్వరరావు పంచాయతీ రాజ్ ఎస్ఈ కె.చంటిబాబు,జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్,జిల్లా వైద్య సేవల సమ న్వయ అధికారి కార్తీక్ రెడ్డి,వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకున్న ఆచంట సునీత

మోపిదేవి,జూలై 15 (వార్తాప్రభ) : మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ అనుబంధ అంగన్వాడి, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత సోమవారం దర్శించుకున్నారు. శ్రీ స్వామివారి నాగ పుట్టలో పాలు పోసి అమె మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆమె వెంట మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదిటి జనార్దనరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రావి రత్నగిరి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు కొరడ

కృత్తివెన్ను,జూలై 15 (వార్తాప్రభ) : మండలంలో గల విద్యుత్ వినియోగదారుల గృహాలు మరియు వాణిజ్య సముదాయాలు మరియు ఆక్వా చెరువులపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ ఈఈ కే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించిన అధికారులు సుమారు ఏడు లక్షల ఇరవై రెండు వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలపడం జరిగింది. ఈ ఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 39 బృందాలుగా ఏర్పడి 1075 గృహ సర్వీసులు 127 వాణిజ్య సముదాయాలు మరియు 104 ఆక్వా సర్వీసులు తనిఖీ చేశారు. వాటిలో 117 సర్వీసులకు అదనపు లోడు 285%ఖఔ% మొత్తానికి ఏడు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ చౌర్యం జరిగినట్లు గుర్తించిన వారు 9440812362, 9440812363, మరియు 8331014951 నంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా విద్యుత్ శాఖ వారు తెలియజేశారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో మచిలీపట్నం ఈ ఈ ఎం భాస్కరరావు,పెడన డి ఈ ఈ మాణిక్యాలరావు, కృత్తివెన్ను ఏఈ(ఇంచార్జ్) ఎం రవికుమార్, మరియు మచిలీపట్నం డివిజన్ పరిధిలో గల ఏఈ లు జేఈ లు లైన్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ కే ఎల్ రావు పేరుమీద స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

కంకిపాడు,జూలై 15 (వార్తాప్రభ) : అపర భగీరథుడుగా పేరుగాంచిన కంకిపాడు వాసి , ప్రముఖ ఇంజనీర్ , డాక్టర్ కానూరు లక్ష్మణరావు (కే ఎల్ రావు) జ్ఞాపకార్థంగా కంకిపాడు గ్రామంలో ఆయన పేరు మీదుగా ఏదైనా ఒక స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలని డాక్టర్ కే ఎల్ రావు విజ్ఞాన వేదిక కన్వీనర్ సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం డాక్టర్ కే ఎల్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విజ్ఞాన వేదిక నాయకులు కె నాంచారయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కంకిపాడు లో పుట్టి, పెరిగి ఇక్కడే విద్యాభ్యాసం చేసి, మనదేశంలో, ప్రపంచ వ్యాప్తంగా కూడా గొప్ప ఇంజనీరుగా పేరు ప్రఖ్యాతలు గాంచి, పార్లమెంటు సభ్యులుగా, కేంద్రమంత్రిగా ఎంతో నిరాడంబరంగా ,నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ కే ఎల్ రావు జ్ఞాపకార్థం కంకిపాడు ప్రాంతంలో ఎలాంటి స్మారకము లేకపోవడం శోచనీయమని, కావున ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆలోచించి ఆయన జ్ఞాపకార్థంగా ఏదో ఒక స్మారకం నిర్మించేంతవరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి రంగారావు టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో జరిగే అవక తవకలు వాస్తవమే

● వైసీపీ విమర్శకు టిడిపి ప్రతి విమర్శ.

పెడన,జూలై 15 (వార్తాప్రభ) : మున్సిపాలిటీలో జరిగే అవకతవకలు వాస్తవం కాదా అని టిడిపి శ్రేణులు ఘాటుగా విమర్శించారు. పెడన తెలుగుదే పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పెడన మున్సిపాలిటీలో ఉన్న పాలకులు ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో ఘోరంగా విఫలం అవడంతో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పురపాలక శాఖ అధికారులతో మార్కెట్ యార్డ్ లో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ సమావేశంలో పారిశుద్ధ్యం, మెప్మా,, టౌన్, ప్లానింగ్ విభాగాలలో అనేక విషయాలు వెలుగు లోకి రావడంతో అధికారులను అడిగితే అది బెదిరించడమా ఇది ఎంతవరకు సమంజసం అని టిడిపి శ్రేణులు ఘాటుగా స్పందించారు.ఈ సమావేశంలో కమ్మగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల విషయంలో అనేక అవకతవకలు జరిగాయని అవన్నీ వెలుగులోకి రావడంతో బొడ్డు వేణుగోపాలరావు జోగి రమేష్ తో అంటకాగారని కటకం ప్రసాద్ చేసిన ఆరోపణపై ఆయన తీవ్రంగా ఖండించారు. 19వ టిడిపి ఇన్చార్జ్ పరసా జితేంద్ర మాట్లాడుతూ మెప్మా విభాగంలో విధులు నిర్వహిస్తున్న టిఎంసి భోగేశ్వరరావు పై అనేక ఫిర్యాదులు రావడంతో ప్రతి డ్వాక్రా గ్రూపు మహిళ రూపాయి రూపాయి పోగు చేసుకుని మహిళా సమైక్యలో దాచుకుంటే రెండు లక్షల రూపాయలు బయట వ్యక్తులకు ఎలా ఇచ్చారని టీఎంసీ భోగేశ్వర రావు ని అడిగితే అది బెదిరించడం ఎలా అవుతుందని అన్నారు. వైసిపి నాయకులు అభివృద్ధి చేశారు అంట వారు చేసిన అభివృద్ధి ఏమిటంటే పేకాట, గంజాయి, ఇసుక దందా ఇవన్నీ అభివృద్ధి చేసిన ఘనత వైసీపీకి నాయకులు దేనని ఆయన ఎద్దేవా చేశారు. వైసిపి కౌన్సిలర్లు గత మున్సిపల్ ఎలక్షన్ లో అఫిడవిట్ పత్రాలు దాఖలు చేసిన సమయంలో ఎవరెవరికి ఎన్ని ఆస్తులు ఉన్నాయి ఆరోజు ఉన్న ఆస్తులకు ఈరోజు ఉన్న ఆస్తులకు బహిరంగ చర్చకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్ మాట్లాడుతూ బొడ్డు వేణుగోపాలరావు 10 సంవత్సరాల చైర్పర్సన్ పాలనలో పెడన పట్టణాన్ని ఎంతోగానో అభివృద్ధి చేశారని పెంకి టింట్లో ఉన్న పురపాలక సంఘానికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి నూతన భవనం కట్టి ఎంతగానో అభివృద్ధి చేశారని మున్సిపల్ కాంప్లెక్స్ లు ఏర్పాటుచేసి మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చాలని, పారిశుద్ధ్యం పై మంచినీటి సౌకర్యం పై ప్రత్యేక ప్రత్యేకంగా దృష్టి పెట్టారని అన్నారు. వైసిపి నాయకులు బొడ్డు వేణుగోపాలరావు పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని ఆయనఅన్నారు..టిడిపి సీనియర్ నాయకుడు దాదా మాట్లాడుతూ వైసిపి నాయకులు అధికారులు బెదిరించారని అంటున్నారు బండ్ విషయంలో హై స్కూల్ హెచ్ఎం ని మూడు గంటలసేపు నిలబెట్టించి బెదిరించి టిడిపి నాయకుల పై కేసులు పెట్టించ లేదా అని ఆయన అన్నారు. రాష్ట్ర మైనార్టీ నాయకుడు గుజరాల్ మాట్లాడుతూ రివ్యూ మీటింగ్ లో వైసిపి నాయకులు అధికారులను బెదిరించారని అంటున్నారు గత ఐదు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి బెదిరించారు తప్పుడు కేసులు పెట్టించారు ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేశారు అని అన్నారు. పట్టణంలో టౌన్ ప్లానింగ్ ఉందా ఉంటే అధికారులు ఏం చేస్తున్నారు డ్రైనేజీ ఆక్రమణలు డ్రైనేజీ మీద మెట్లు, టౌన్ ప్లానింగ్ అనుమతి లేకుండా మీరు ఇల్లు కట్టుకుంటారా మీరు కౌన్సిలర్ల ప్రజాప్రతినిధులా అని వైసిపి నాయకులపై ఆయన ఘాటుగా స్పందించారు. మా పార్టీ మీద, మా నాయకుడు బొడ్డు వేణుగోపాలరావు పై వైసిపి నాయకులు చేసిన ఆరోపణలను ఆయన దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు . ఈ సమావేశంలో వెలికట్ల ప్రసాద్ బూసం. ఆనందరావు కుర్రిడ్ బేగం బాబులాల్ జనసేన నాయకుడు ఎండి షఫీ తదితరులు పాల్గొన్నారు

తేజా ఆర్ట్స్ సాంస్కృతిక సేవా సంస్థ సేవలు అభినందనీయం

● ప్రముఖ న్యాయవాది కృష్ణమూర్తి

విజయవాడ, జూలై 15 (వార్తాప్రభ) : తేజ ఆర్ట్స్ సాంస్కృతిక సేవా సంస్థ 24సంవత్సరాలుగా పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్ర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుంకర కృష్ణమూర్తి అన్నారు. విజయవాడ లోని హనుమంతరాయ గ్రంధాలయంలో తేజ ఆర్ట్స్ 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సినిమా పాటల పోటీల అనంతరం మాట్లాడుతూ సేవా సంస్థ 24 ఏళ్లగా పలు కార్యక్రమాలు నిర్వహించడం సమాన్యమైన విషయం కాదన్నారు. శ్రమ, ఖర్చుతో కూడుకుదని, తేజ ఆర్ట్స్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించాల్సిన విషయమన్నారు.నడింపల్లి ఇందిరాదేవి స్మారక పాటల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం సంస్థకే చెల్లిందన్నారు. తేజ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి రంగస్థల, సినీ నటుడు, గాయకులు సాంబశివరావు భుజస్కాందాలపై వేసుకుని కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించడం ఆయనకు కళల పట్ల ఉన్న జిజ్ఞాసే నన్నారు. మరో ముఖ్య అతిథి సీనియర్ పాత్రికేయులు, సినీ నటుడు నారగాని దుర్గా అజయబాబు మాట్లాడుతూ ఒక సేవా సంస్థ రెండు దశాబ్దాలు పైగా కార్యక్రమాలను నిర్వహించడం, మాతోటి నటుడు సాంబశివరావు పట్టుదలేనని అటువంటి వ్యక్తికి సహకరిస్తే మరిన్ని కార్యక్రమాలు చేస్తారని అన్నారు. టివి ఆర్టిస్ట్ శంకర్ చిరంజీవి, ఎన్. టి. ఆర్. పాటలకు, డైలాగ్స్ తో ప్రత్యేక ప్రదర్శన చేయడం పలువురిని ఆకర్షయించింది. తోలుత తేజ ఆర్ట్స్ మహిళా గౌరవాధ్యక్షురాలు తోడేటి అన్నపూర్ణ, కార్యదర్శి గి. ఎస్. కే. రాయులు జ్యోతి ప్రజ్వలన చేయగా హార్టీకల్చర్ అధికారి బాలాజికుమార్, తేజ ఆర్ట్స్ అధ్యక్షులు మూర్తిరాజు, ప్రధానకార్యదర్శి నారాయణరావు, ప్రసూనారాయన్, సునీల్, సత్యనారాయణ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, తటవర్తి సూర్యనారాయణ, షేక్ షకీలా, సత్యప్రసాద్, బండారు నరసింహారావు, పిల్లా రామకృష్ణ, కోటేశ్వరి, బేతు రామమోహనరావు, పాల్గొన్నారు. అనంతరం సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ రమేష్ బాబు, మిరప మాధవి, నారగాని దుర్గా అజయబాబు తదితరులను ఘనంగా సత్కరించారు. జీ. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

సహకరించండి బ్రదర్

విస్సన్నపేట,జూలై 15 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో శ్రీ చైతన్య స్కూల్ పడమర వైపు రహదారిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే విషయంలో సమిష్టి సహకారంతో ముందుకు వెళ్లాలని సర్వత్రా కోరుతున్నారు. వందలాది మంది విద్యార్థులు చదువుకునే స్కూలు పరిసర ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తకు గుడ్ బాయ్ చెప్పకపోతే విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉన్నదని కొందరు అంటున్నారు. ఇదే స్కూలు సందు పలువురు మేధావులు పిల్లలు కూడా చదువుకుంటున్నట్టు తెలుస్తోంది.ఏది ఏమైనా అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు సహకరించాలని పలువురు కోరుతున్నారు.

లక్ష్మీగణపతి శిష్టకరణ కుల సేవాసంఘం అధ్యక్షుడిగా రౌతుల అన్నవరం

పెడన,జూలై 15 (వార్తాప్రభ) : పట్టణ శిష్టకరణం అధ్యక్షుడిగా రౌతుల అన్నవరంఎన్నికయ్యారు. పెడన 16 వార్డ్ లోని రౌతుల వారివీధిలో లక్ష్మి గణపతి స్వామి వారి గుడి వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మహాత్మాగాంధీ తో పాటు ఉప్పు సత్యాగ్రాహంలో పాల్గొన్న శిష్టకరణం కుల కురువృద్ధులు రౌతుల వెంకటేశ్వరరావు రౌతుల వీర స్వామి అధ్యక్షతన వారి సమక్షంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. శిష్టకరణం పెడన అధ్యక్షుడిగా ఎన్నికైన రౌతుల అన్నవరం మాట్లాడుతూ పెడన పట్టణం లో ఉన్న శిష్టకరణల అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని వారి ఏ కష్టాల్లో అండగా ఉంటానని ఆయన అన్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల వివరాలు ఇలావున్నాయి రౌతుల అన్నవరం అధ్యక్షులు రౌతుల ప్రసాద్ ఉపాధ్యక్షులు రౌతుల మాణిక్యాలరావు కార్యదర్శి వీణం వెంకటేశ్వరరావు జాయింట్ సెక్రటరీ రౌతుల దేశయ్య కోశాదికారి రౌతుల చిన్న సభ్యులు

భూదాన యజ్ఞ బోర్డు భూముల లబ్ధిదారులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే కాండబాబు

కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) : గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ ఐ టి ఐ వెనుక సర్వే నెంబర్ 144 /1, టోటల్ 143/3 భూదాన యజ్

మోహర్రం వేడుకల్లో పాల్గొని పీర్ల కు దట్టి కట్టిన సమైఖ్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ **-వార్తా ప్రభ, హైదరాబాద్**

మేయర్ గా బాధ్యతలు చేపడుతున్న తోటకూర అజయ్ యాదవ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,

కీసర/నాగారం,జూలై,15:(వార్తా ప్రభ) బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా బాధ్యతలు చేపడుతున్న తోటకూర అజయ్ యాదవ్ ను సోమవారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని కి నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో అజయ్ యాదవ్ ను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కిల్లారి శ్రీనివాస్ యాదవ్,మామిన్ల శేఖర్ యాదవ్,షేక్ గౌస్,తదితరులు పాల్గొన్నారు.

అమ్మ మాట -అంగన్ వాడి బాట

ప్రోగ్రామ్ నిర్వహించిన అంగన్ వాడీ టీచర్స్

జవహర్ నగర్,జూలై,15:(వార్తా ప్రభ) జవహర్ నగర్ . అంబేద్కర్ నగర్ అంగన్ వాడి స్కూల్స్ లో అమ్మమాట - అంగన్ వాడి బాట ప్రోగ్రామ్ ను అంగన్ వాడీ టీచర్స్ నిర్వహించారు అంగన్ వాడిలో పిల్లల నమోదు చేయండి -వారి భవితకు పునాది వేయండి అంటూ నినాదాలు చేశారు , అంగన్ వాడీ స్కూల్ దగ్గరలో టీచర్స్ మనోహర, బి.జయ , సరస్వతి పిల్లలను వారి తల్లిదండ్రులతో వారు కాలనీల లో ర్యాలీ నిర్వహించారు జూలై 15 తారీకు నుండి 20 వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రామ్స్ ఉంటాయని పిల్లల తల్లిదండ్రులకు వివరించడం అయినది.

ప్రతిన బూనాలి

చిన్నారుల మనసుల్లో
దేశభక్తి నింపాలి
నూరేళ్ళ బ్రతుకుల్లో
జ్ఞాన జ్యోతి వెలగాలి
పసి పిల్లల పలుకుల్లో
తీయదనం గ్రోలాలి
వారి ముద్దు కులుకుల్లో
అందాలే గాంచాలి
బాలల చిరునవ్వుల్లో
నెలరాజును చూడాలి
బుడిబుడి నడకల్లో
హంసను తిలకించాలి
పసి పిల్లలు ఇలవేల్పులు
బడి గుడికి పంపాలి
వారి ఉజ్వల భవితకు
ఇక నడుము బిగించాలి

-గద్వాల సోమన్న,
9966414580

కేంద్రమంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి,జూలై 15 (వార్తాప్రభ): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కు విచ్చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని టీఎన్జీవోస్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు విఠల్ ఇంట్లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛ%శీ% అందజేశారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు,అభివృద్ధి పనులపై,కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై బండి సంజయ్ కుమార్ లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి,సీనియర్ నాయకులు అంజన్ కుమార్,స్వామి గౌడ్, ఈశ్వర్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, టీఎన్జీవోస్ కాలనీ వాసులు రాజేందర్ యాదవ్ వాసులు లక్ష్మన్,సంపత్,స్థానిక నేతలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల పిడికిలి "రచ్చబండ"!!

❐ గులాబీ రంగు సాక్షిగా గొంతెత్తి నినదిస్తాం ❐ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి ❐ అతి తక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకతకు మార్గం నిర్మిస్తున్న పాలన

❐ కోరుకంటి చందర్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు

పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి) తెలంగాణ ప్రజల పిడికిలి "రచ్చబండ" అని గులాబీ రంగు సాక్షిగా గొంతెత్తి నినదిస్తాం అని తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు సోమవారం రచ్చబండ అనే పేరుతో ప్రజా సమస్యలపై కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొదటి విడతగా 9వ డివిజన్ జనగామ గ్రామంలో ప్రారంభించారు మాజీ ఎమ్మెల్యే. ఈ సందర్భంగా చందర్ మీడియాతో మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి అని డిమాండ్ చేశారు. అతి తక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకతకు మార్గం నిర్మిస్తున్న పాలనకు చరమగీతం పాడేందుకు గులాబీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు. ఎక్కడికి వెళ్ళినా కేసీఆర్ మించిన ముఖ్యమంత్రి లేడని, గులాబీ పాలనదే విశ్వాసమైనటువంటి పాలన అని ప్రజలు అంటుంటే వారి హృదయాల్లో బీఆర్ఎస్ పార్టీ స్థానం ఏంటో చెప్పకనే చెబుతున్నది అని అన్నారు. రచ్చబండ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డివిజనులో శుభ్రతకు అధిక ప్రాధాన్యం!!

❐ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం రెండు కళ్ళు ❐ కొమ్ము వేణు, 45వ డివిజన్ కార్పొరేటర్

పెద్దవల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి) డివిజనులో శుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు వివరాలు తెలియజేశారు రామగుండం నగరపాలక సంస్థ 45వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు. ఈ మేరకు సోమవారం డివిజన్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రత పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను సైతం శుభ్రంగా ఉంచాలి అని, జబ్బుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. డివిజన్ ప్రజల ప్రజా ప్రతినిధిగా ప్రజల ఆరోగ్యం, సంక్షేమం తనకి రెండు కళ్ళు అని అన్నారు.

భక్తులకు ఆర్టీసీ సువర్ణ అవకాశం!!

❐ అరుణాచల దేవస్థానం కొరకు ప్రత్యేక బస్సులు ❐ ఎం.నాగభూషణం, గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్

పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి) భక్తులకు ఆర్టీసీ సువర్ణ అవకాశం కల్పిస్తున్నట్లు వివరాలను వెల్లడించారు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం. అరుణాచలం దేవస్థానం వెళ్ళుటకు గోదావరిఖని, కరీంనగర్ ప్రాంతం నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను 19వ తేదీ శుక్రవారం రాత్రి 7 గంటలకు గోదావరిఖనిలో, 8:45 నిమిషములకు కరీంనగర్ నుండి బస్సు అరుణాచలం బయలుదేరుతుంది అని... ప్రయాణ సమయంలో కాణిపాక వరసిద్ధి వినాయక దేవస్థానం, మహాలక్ష్మి గోల్డెన్ టెంపుల్ వేలూరు దర్శనం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వివరాలు తెలిపారు డిఎం. అదే బస్సు తిరిగి 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు అరుణాచలం నుంచి బయలుదేరి ప్రయాణ సమయంలో జోగులాంబ దేవస్థానం ఆలంపూర్ గద్వాల మీదుగా కరీంనగర్, గోదావరిఖనికి చేరుకుంటుందని... ప్రత్యేక బస్సు యొక్క చార్జీలు పెద్దలకు గోదావరిఖని నుంచి 4850 రూపాయలు, పిల్లలకు 4050 రూపాయలు, కరీంనగర్ నుంచి పెద్దలకు 4500 రూపాయలు, పిల్లలకు 3800 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. సదవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు వినియోగించుకోవాలని డిఎం విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం నుండి బ్రాహ్మణపరిషత్ కు రావలసిన నిధులు, నియామకాలపై 18న చలో ధర్నా చౌక్

❐ గోగులపాటి కృష్ణమోహన్ పిలుపు

కుత్బుల్లాపూర్ జూలై 15 (వార్తాప్రభ) : ప్రభుత్వం నుండి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు రావలిసిన నిధులు మరియు టిబివిస్పి ఛైర్మన్ నియమకం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18 వ తేదీ గురువారం ఉదయం పది గంటలకు ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో జరిగే నిరసన కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని సంఘాల సభ్యులు ప్రతి బ్రాహ్మణుడు ఈ కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. సూరారం కాలనిలో వాసుదేవ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2007 జనవరి నెలాఖరులో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రారంభించినప్పటి నుండి తెలంగాణలోని బ్రాహ్మణులకు ఎంతోమందికి మేలు చేకూరిందని ఆయన అన్నారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించి నిధులు మంజూరు చేసినారని, అన్ని కులాల వారి గురించి ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి గారు ఇప్పటివరకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు నిధులు కేటాయించకపోగా.. సంక్షేమ పరిషత్ కు చైర్మన్ ను కూడా నియమించకపోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బెస్ట్ స్కీమ్ ద్వారా 1879 మంది అర్హులైన అభ్యర్థులకు, 700 మంది ఇంటర్వ్యూ అయి లోన్ కోసం వేచి చూస్తున్న అభ్యర్థులకు కలిపి సుమారు 20 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, అలాగే ఎన్నో ఆశలతో అప్పులు చేసి వివేకానంద స్కీం ద్వారా విదేశీ విద్య అభ్యసించడానికి విదేశాలకు వెళ్లిన 350 మంది విద్యార్థులకు గత పది నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, అలాగే విదేశాలకు వెళ్లి ఇంటర్వ్యూల కోసం దరఖాస్తు చేసుకున్న మరో 350 మంది విద్యార్థులకు ఇప్పటివరకు అతిగతి లేదని సుమారుగా 30 కోట్ల రూపాయల వరకు వీరికి ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని గోగులపాడు కృష్ణమోహన్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 50 కోట్ల రూపాయలు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు విడుదల చేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని, వెంటనే తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చైర్మన్ ను, కార్యవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌకు వద్ద చేపట్టే నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్క బ్రాహ్మణ బంధువు పాల్గొని బ్రాహ్మణుల హక్కుల పరిరక్షణ కోసం నడుము బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

బోడుప్పల్ మున్సిపల్ మేయర్ గా ఎన్నికైన తోటకూర అజయ్ యాదవ్,ను -మర్యాదపూర్వకంగా కలిసిన ఈగ శ్వేత ముదిరాజ్,

కీసర, దమ్మాయిగూడ, జులై,15:(వార్తా ప్రభ) బోడుప్పల్ మున్సిపల్ మేయర్ గా ఎన్నికైనటువంటి తోటకూర అజయ్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన దమ్మాయిగూడ మున్సిపల్ మహిళా ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు ముదిరాజ్ మరియు రాజీవ్ గృహకల్ప కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగరాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహిళలు సైరాబాను ఆలియా, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

"మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు వేడుకలు"

"పుట్టిన రోజు సందర్భంగా రక్త దానం చేసిన యువత"

అడ్డగూడూర్: జులై 15(వార్త ప్రభ) అడ్డగూడూర్ మండల కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు, యువకులు రక్తదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు వేడుకలు అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి ఘనంగాపుట్టినరోజు వేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్ష లు పోలెబోయినలింగయ్య యాదవ్.ఇటికాల చిరంజీవి,పాశం సత్యనారాయణ, నిమ్మ నగొట్టి జోజి సైదులు, బాలెంల సాగర్, బండి మధు, పాక సింహాద్రి, చిత్తలూరి సోమన్న, బాలెంల సురేష్ ,గోలి రాంరెడ్డి, బాలెంల మల్లేష్ , బాలెంల నరేందర్, ఉడుగు మల్లేష్ ,మేకల పవన్, బండ నరేందర్, బాలెంల జీవన్ , బాలెంల మధుకర్, సూర్య కుమార్, బాలరాజు, మధు, ఉపేందర్, నరేష్, వరుణ్, సాగర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం

❐ సిండికేట్ సింబల్స్ తో వసూళ్లు ❐ పలుమార్లు పత్రిక కథనంలో రాసిన కూడా పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు ❐ ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ దందాకు కారణమని ఆరోపణలు ❐ ఎక్సైజ్ శాఖ అధికారుల చర్యలు నీళ్లు..

వైన్స్ షాపుల ఆగడాలు ఫుల్

తొర్రూరు జూలై 15 (వార్తా ప్రభ) డివిజన్ కేంద్రంలో భద్రకాళి శ్రీనివాస వైన్ షాపుల నుండే మద్యం సిండికేట్ సింబల్ తో బెల్ట్ షాపులకు తరలిస్తున్నారంటూ వార్తా ప్రభ తెలుగు దినపత్రికలో కథనాన్ని ప్రచురిస్తే వారం రోజులు గడుస్తున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం ఎలాంటి తనిఖీలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చర్చనీ అంశంగా మారింది. ఈ రెండు వైన్ షాప్ ల యజమానులు మాత్రం అంతా మా ఇష్టం అంటూ మా సిండికేట్ దందాను ఎవరు నిలవరించలేరు అంటూ మాట్లాడుతున్నారని విశ్వసనీయ సమాచారం. మద్యం నీ అక్రమంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా బెల్ట్ షాపులకు తరలిస్తూ అక్రమంగా లక్షలు కూడా పెట్టుకుంటున్నారని మందు బాబులు చెప్పుకొస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం మౌనం వీడటం లేదు. ఇప్పటికైనా ఇ దందాను నిలువరించనున్నారా..? లేక చోద్యం చూస్తూ ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు పోసే పనిలో ఎక్సైజ్ అధికారులు పనిచేస్తున్నారా అంటూ స్థానిక పట్టణ కేంద్రంలోని వలుచోట్ల చర్చించుకుంటున్నారు.

అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు ఈ అంశంపై స్థానిక ఎక్సైజ్ అధికారిని వార్తా ప్రభ కథనంలో గత కొద్ది రోజుల క్రితం ప్రచురించిన వార్తపై చర్యలు లేవంటూ చరవాణి ద్వారా ఎక్సైజ్ అధికారిని వివరణ కోరగా, వైన్స్ షాపులపై త్వరలోనే తనిఖీలు చేపట్టి అక్రమ దందా కొనసాగిస్తున్న షాప్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఆదిత్య విల్లా క్లబ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

కుత్బుల్లాపూర్ జూలై 15 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి దండముడి ఎంక్లవ్ వద్ద ఆదిత్య విల్లా క్లబ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, అలాగే నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు సభ్యులు ఆర్.భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహ, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి కమ్యూనిటీ హాల్ ప్రాంగణం లో మొక్కలు నాటి రిబ్బన్ కట్ చేసి కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. కార్యక్రమం లో ఆదిత్య విల్లా చైర్మన్ వి.భాస్కర్ రెడ్డి, ఎ. వెంకటరమణ, ఎన్. జగన్ మోహన్ రెడ్డి, వి. రాజశేఖర్ రెడ్డి, ఎ. సుధాకర్ రెడ్డి, ఎం.వి.ఎల్ ప్రసాద్, భాస్కర్ రావు, నిర్మల్ అగర్వాల్, పి. లీలా,గిరివర్ధన్ రెడ్డి, కట్ట కుమార్, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,ప్రభాకర్ రెడ్డి, జె.రాజు, ఎశ్వంత్, శ్రీకాంత్ రెడ్డి, వర్మ,ఈశ్వర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

రాహుల్ కి రాహుకాలం పోయిందిగా !

కాంగ్రెస్ అగ్ర నేత గాంధీల ఐదో తరం వారసుడు రాహుల్ గాంధీకి రాహు కాలం పోయింది అని అంటున్నారు. రాహుల్ గాంధీ 2004లో పొలిటికల్ గా ఎంట్రీ ఇచ్చారు. అంటే రెండు దశాబ్దాల క్రితం. అప్పటికి ఆయన వయసు 34 ఏళ్ళు. ఆయన బాబాయ్ సంజయ్ గాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకపోయినా పాతికేళ్ళకే రాజకీయంగా చురుకుగా ఉంటూ వచ్చారు. ఆయన 33 ఏళ్ళలోపే అమేధీ నుంచి ఎంపీగా అయ్యారు. అదే వయసులో ఆయన మరణించారు. లేకపోతే ఆయనే ఇందిరాగాంధీకి నిసలైన వారుసుడు అయి ఉండేవారు అని అంటారు.మరో వైపు చూస్తే సంజయ్ మరణించిన తరువాత్ రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన 1981లో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చేరి ఆ వెంటనే అమేధీ ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీ అయ్యారు. రాజీవ్ గాంధీ ఎంపీ అయ్యేనాటికి వయసు 36 ఏళ్ళు. అయితే రాజీవ్ గాంధీ నలభయ్యేళ్ళకే దేశానికి ప్రధాని అయి సరికొత్త రికార్డుని క్రియేట్ చేశారు. ఆ రికార్డు ఎవరూ బద్ధలు కొట్టలేదు.దానికి రాహుల్ గాంధీకి అవకాశం ఉన్నా ఆయన ప్రధాని కాలేదు. ఎందుకంటే 34 ఏళ్లకే ఎంపీ అయిన రాహుల్ యూపీయే వన్ టూ లో కేవలం సాధారణ పార్లమెంట్ మెంబర్ గానే పనిచేశారు. ఆయన తలచుకుంటే 2009లో రెండవ టెర్మ్ లో ప్రధాని అయ్యేవారు. అలా 39 ఏళ్లకే ప్రధాని అయ్యే అవకాశాన్ని తోసిపుచ్చినందుకు రాహుల్ మరో రెండు దశాబ్దాలు నిరీక్షించాల్సి వస్తోంది.అదే విధంగా చూస్తే 2014లో రాహుల్ గాంధీ కాంగ్రెస్ తరఫున విపక్షంలో ఉన్నారు. 2019లో అధికారంలోకి వస్తామనుకున్నా రాలేకపోయారు 2024లో అయితే దాదాపుగా దగ్గరగా వచ్చేశారు. ఇపుడు చూస్తే తాజా ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి మొత్తం మోత మోగించింది.దాంతో దేశమంతా ఇండియా కూటమి గాలి వీస్తోంది. ఇక మీదట ఏ ఎన్నికలు జరిగినా పూర్తి ఆత్మ విశ్వాసంతో ఇండియా కూటమి ఎన్నికల్లో పాలు పంచుకోవడానికి ఆస్కారం ఏర్పడింది. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఎంపిక అయ్యారు. కొత్త పార్లమెంట్ లో రాహుల్ గాంధీ చేసిన తొలి ప్రసంగానికి మంచి స్పందన లభించింది.ఈ నెల 22 నుంచి ప్రారంభం కాబోతున్న బడ్జెట్ సమావేశాలలో రాహుల్ గాంధీ రెట్టించిన ఉత్సాహంతో కనిపించనున్నారు అని అంటున్నారు. దేశంలో ప్రజల మూడ్ ఏంటో ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడించినందువల్ల రాహుల్ గాంధీ మోడీ సర్కార్ ని టార్గెట్ చేసుకుంటారు అని అంటున్నారు.ఈ బడ్జెట్ సమావేశాలలో రాహుల్ ని తట్టుకోవడం అధికార ఎన్డీయే కూటమికి బహు కష్టమని అంటున్నారు. అదే విధంగా చూసెతే కనుక రానున్న కాలంలో అధికార పార్టీకి ఇబ్బందులు అన్ని వైపుల నుంచి తప్పవని అంటున్నారు. ఇక రాహుల్ గాంధీ విషయం తీసుకుంటే ఆయనకు రాజకీయంగా ఇప్పటి దాకా కాలం కలిసి రాలేదు అని అంటున్నారు.ఇపుడు చూస్తే అదంతా పోయింది అని అంటున్నారు. రానున్న రోజులు అన్నీ రాహుల్ గాంధీకి మంచి రోజులే అని అంటున్నారు. ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెద్ద పార్టీ. వంద దాకా ఎంపీలు ఉన్న పార్టీ. రానున్న కాలంలో గుజరాత్ ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ హిమాచల్ ప్రదేశ్, అసోం వంటి రాష్ట్రాలలో బీజేపీతో ముఖా ముఖీ తలపడే సత్తా కాంగ్రెస్ కే ఉందని అంటున్నారు.దాంతో పాటు భారత్ జోడో యాత్రను రెండు విడతలుగా చేసి రాహుల్ కాంగ్రెస్ గ్రాఫ్ పెంచారు. దాంతో పాటు తన గ్రాఫ్ ని పొలిటికల్ ఇమేజ్ ని కూడా పెంచుకున్నారు. రాహుల్ పాదయాత్ర ఫలితంగా ఉత్తరాదిన రాజకీయ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది అని అంటున్నారు. రాహుల్ లోని నాయకత్వ లక్షణాలను ఇపుడు జనాలు గుర్తించారు. అలాగే కాంగ్రెస్ మిత్రులు కూడా గుర్తించారు అని అంటున్నారు. దానికి ఉదాహరణ రెండవ మాట లేకుండా ఆయనకే ప్రధాన ప్రతిపక్ష స్థానం అప్పగించే విషయంలో ఇండియా కూటమి సహకరించడం.ఒక విధంగా వెయిటింగ్ ప్రైమ్ మినిస్టర్ గా రాహుల్ గాంధీ ఉన్నారు. రానున్న కాలంలో రాహుల్ తన దూకుడుని మరింతగా పెంచుతారని అంటున్నారు. ఈ అయిదేళ్ళ కాలం మోడీ సర్కార్ పాలిస్తే అది అద్భుతమే అవుతుందని ఇండియా కూటమి అంటోంది. ఈ మధ్యలో ఏమైనా ఇబ్బందులు వస్తే ఈ టెర్మ్ లోనే రాహుల్ ప్రధాని అయినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. మొత్తానికి రాహుల్ అయిదున్నర పదుల వయసులో దేశానికి ప్రధాని అవుతారా అన్నదే ఢిల్లీ వర్గాలలో కొత్త చర్చగా ఉంది అంటున్నారు.

శ్రీ కనకదుర్గమ్మ కి ఆషాడం సారె సమర్పించిన కేశ ఖండనశాల సిబ్బంది కుటుంభ సభ్యులు

విజయవాడ వశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడపై ఆషాడ మాసం సందర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలయ కేశఖండన శాల విభాగం వారు కుటుంబసభ్యులతో కలిసి ఊరేగింపుగా ఆలయమునకు చేరుకొనగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారి దర్శనం చేసుకొని, ఈవో చేతుల మీదుగా అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, అందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో, సహాయ కార్యనిర్వాహణాధికారులు,అధికారులు, కేశఖండన సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

ముస్లింల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం ఐక్య వేదిక అండగా ఉంటుంది

■ ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ

విజయవాడ వశ్చిమ జులై 15:(వార్తా ప్రభ ప్రతినిధి)ముస్లింల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం ఐక్య వేదిక అండగా ఉంటుంది రాష్ట్ర ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ తెలిపారు.విజయవాడ భవనిపురలోని ఆర్ ఫంక్షన్ హాల్ నందు ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. విజయవాడ నగర అధ్యక్షులు రహీమ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముస్లిం సామజికవర్గ చైతన్యం, భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వాలు, వంటి అంశాల పై చర్చించనట్లు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలసి తమ సమస్యలు వివారిస్తామన్నారు. ముస్లిం ఐక్య వేదిక అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, రాష్ట్ర సమన్వయకర్త అహ్మద్ చందన్ మాట్లాడుతూ ముస్లిం సమాజం గడిచిన 70 ఏళ్ల నుండి వెనుకబాటుతనంలో ఉందని అందుకు ప్రధానంగా విద్యలో వెనుకబాటుతనమే కారణమన్నారు. కాబట్టి తమ సమాజం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందలేదన్నారు. ముస్లిం ల విద్యకు , వారి సంక్షేమం కోసంనూతన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాజకీయ చైతన్యం కలిగించే విధంగా ముస్లిం ఐక్య వేదిక అనేక కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. రాజ్యాంగ హక్కుల ప్రకారం తమకు రావాల్సిన అన్ని అంశాలు నెరవేర్చుకునేలా ప్రభుత్వం తో కలిసి ముందుకు వెళ్తామని అన్నారు. గతంలో ఉన్న జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిటీ మరియు జస్టిస్ సచ్చార్ కమిటీ సూచించినటువంటి అంశాలను నెరవేర్చాలని, వక్ఫ్ బోర్డు ఆస్థలను పరిరక్షించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఇస్లామిక్ బ్యాంకు తో పాటు రాజధాని ప్రాంతంలో ఇస్లామిక్ యూనివర్సిటీ కూడాఏర్పాటు చేయవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ నూర్ , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు అందరు పాల్గొన్నారు.

వాహనంపై స్వచ్ఛ తిరుపతి హితవు..... రాతలు ఘనం

■ ఆచరణలో మాత్రం ఘోరాతి ఘోరం ■ సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలు రోడ్డు పక్కనే ఆన్ లోడ్

■ వార్తా ప్రభ దినపత్రిక ప్రతినిధి ప్రశ్నించడంతో ట్యాంకర్ సహా యజమాని పరార్

తిరుపతి టౌన్ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)అందరూ పరిశుభ్రత గురించి ప్రచారం చెసేవారే...అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పేవారే కానీ ఆచరణలో మాత్రం ఎవ్వరూ ముందుకు రావడంలేదు. రాష్ట్రంలో పుణ్యక్షేత్రం తిరుపతి, విజయవాడ నగరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో శానిటరీ విభాగం సిబ్బంది నిర్విరామంగా శ్రమిస్తూనే వున్నారు. కానీ కొందరు మాత్రం నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి లో మంగళం సమీపంలో ఉపాధ్యాయ నగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాలువలో ఓ ప్రబుద్ధుడు (సెప్టిక్ ట్యాంకర్ యజమాని) నగరంలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు లోడు చేసుకొచ్చాడు. రోడ్డు పై ఎలాంటి వాహనాలు రాకపోవడంతో ట్యాంకర్ ని పక్కన అపాడు. తన సహాయకుని తో కలిసి ఉపాధ్యాయ నగర్ 4 వ లైన్ వద్ద మురుగు కాలువలో ఆన్ లోడు చేస్తుండగా గమనించిన వార్తా ప్రభ దినపత్రిక ప్రతినిధి వారి చర్యలను అడ్డుకున్నారు. ఈ లోగా అటూ ఇటూ వాహనాలు రావడం గమనించిన ట్యాంకర్ యజమాని ట్యాంకర్ సహా అక్కడ నుండి తృటిలో పరారయ్యాడు. అతి విచిత్రం ఏంటంటే ట్యాంకర్ డెలివరీ పైపు వద్దే స్వచ్ఛ తిరుపతి అని పెద్ద అక్షరాలు రాయించిన ఆ ఘనుడే...రాతలకు చేతలకు పొంతన లేని విధంగా అక్కడి ఆన్ లోడ్ చేస్తున్న అతని తీరుపై స్థానికులు మండిపడ్డారు.

ఘనంగా పీర్ల సోమయ్య యాదవ్ మనుమడు పుట్టినరోజు వేడుకలు

■ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కురుగొండ్ల రామకృష్ణ మరియు పాశం సునీల్ కుమార్ ■ ఈ సందర్భంగా దాచూరు గ్రామస్తులు పలు సమస్యలపై ఎమ్మెల్యే కురుగొండ్లకు వినతిపత్రాలు అందజేశారు

కలువాయి, జూలై 15 (వార్తాప్రభ): నెల్లూరు జిల్లా కలువాయి మండలం దాచూరు గ్రామంలో ఆదివారం నాడు పెంచలకోన దేవస్థానం మాజీ ధర్మకర్త మండలి సభ్యులు మరియు టిడిపి నాయకులు పీర్ల సోమయ్య యాదవ్ మనుమడు పుట్టినరోజు సందర్భంగా దాచూరు గ్రామంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా దాచూరు కి విచ్చేసిన వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కు దాచూరు గ్రామస్తులు సర్పంచ్ రాజుల అనురాధ మరియు ఉప సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పెంచలకోన నుండి ఆదూరుపల్లి వరకు ప్రధాన రహదారి గుంతలతో ఇబ్బందికరంగా ఉందని కావున గతంలో ఆగిపోయిన రెండు వరుసల రోడ్డు పనులు మొదలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ముంపు గ్రామమైన దాచూరు చెన్నకేశవ స్వామి దేవస్థానం, మాతమ్మ తల్లి దేవస్థానం, పోలేరమ్మ తల్లి దేవస్థానాలకు రావలసిన నిధులను ఇప్పించి దేవస్థానాల నిర్మాణానికి సహకరించాలని, అలాగే ముంపు నిర్వాసితులైన వారికి ఉద్యోగాలు ఇచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడాలని మరియు దాచూరు గ్రామానికి మంజూరు కాబడి ఆగిపోయిన విద్యుత్ సబ్ స్టేషన్ ను కూడా దాచూరు గ్రామానికి కేటాయించాలని ఇలా వారు దాచూరు గ్రామంలోని పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు మరియు క్లస్టర్ ఇంచార్జ్ జగదల్ నాయుడు మరియు టిడిపి,కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డు మెంబరును పరామర్శించిన అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్

గోనెగండ్ల.జూలై 15.(వార్తాప్రభ ప్రతినిధి) :మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామ పంచాయతీలోని 17వ వార్డు మెంబర్ జిలాన్ ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి కాలికి తీవ్ర గాయం కావడంతో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 17వ వార్డు మెంబర్ జిలాన్ ను గోనెగండ్ల గ్రామ సర్పంచ్ భర్త పూజారి చంద్రశేఖర్ పరామర్శించారు. ఈ సందర్భంగా అతని యోగక్షేమాలు ఆయన అడిగి తెలుసుకున్నారు.తనకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అతని వెంట స్థానిక టిడిపి నాయకులు అడ్వకేట్ పోలకల్ వెంకటేశ్వర్లు, ఎన్.వి. బాబు నాయుడు, మదీనా సాహెబ్,కల్లపారి రంగముని, చిట్యాల మునెప్ప, తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాన్ హౌస్ రోడ్ లెవెల్ కి పెంచండి

ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ అధికారులకు ఆదేశాలు

విజయవాడ వశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ యించార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రాజ్ భవన్ ప్రాంతం, విజయ టాకీస్, ఏలూరు రోడ్డు, 27వ డివిజన్, 28వ డివిజన్ బిఆర్టిఎస్ భాను నగర్, 29వ డివిజన్ పప్పుల మిల్ సెంటర్, 49వ డివిజన్ ఫ్రెజర్ పేట వర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా రాజభవన్ ప్రాంతంలో గల రోడ్డుపైనున్న మాన్ హోల్, రోడ్డు లెవెల్ కంటే తక్కువగా ఉండటం వలన వర్షపు నీటి నిలువలు యుజిడి మాన్హోల్ పైన నిలిచి ఉండటం గమనించి, దాని రోడ్ లెవెల్ కి పెంచి సమస్యను పరిష్కరించవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా అన్ని సర్కిల్లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాళ్ళ పరిధిలో ఉన్న ఇటువంటి సమస్యలను వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.తదుపరి విజయ టాకీస్ సిగ్నల్ వద్ద పొంగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగును గమనించి వెంటనే దీని పరిష్కరించాలని, వాటర్ పైప్లైన్ లిక్ లు ఎక్కడున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2 ఏలూరు రోడ్డు మొత్తం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. అలాగే 27, 28, 29 డివిజన్లో పర్యటించి పారిశుద్ధ నిర్వహణ మరియు 49వ డివిజన్, ఫ్రెజర్ పేట పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ని పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఇంద్రకీలాద్రిపై పూర్ణాహుతి తో వారాహి నవరాత్రోత్సవాలు ముగింపు

విజయవాడ వశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం పూర్ణాహుతి తో వారాహి నవరాత్రోత్సవాలు ముగిశాయి. దేవస్థానం నందు ఈ నెల 6- నుండి 15- వరకు వారాహి నవరాత్రి ఉత్సవములలో జరిగిన విషయం తెల్సిందే.

ఈ వేడుకల్లో భాగముగా సోమవారం ఉదయం 10 గం. లకు రుద్ర హోమం జరుగు యాగశాల నందు ఆలయ కార్యనిర్వాహనాధికారి వారి సమక్షంలో స్థానాచార్యులు మరియు వైదిక సిబ్బందిచే వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ 'పూర్ణహుతి' కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంతో ఇంద్రకీలాద్రిపై వారాహి నవరాత్రి ఉత్సవములు దిగ్విజయంగా పూర్తి అయ్యాయని ఆలయ ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ , సహాయ కార్యనిర్వాహనాధికారి ఎన్ రమేష్ , వైదిక కమిటీ సభ్యులు, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

■ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ వశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)విద్యార్థులు నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై సుజనాచౌదరి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంటర్ ఫర్ ఫ్యూచర్ స్కిలింగ్' ప్రాంగణాన్ని సోమవారం శాసనసభ్యులు సుజనాచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా

శాస్త్ర సాంకేతిక రంగాలు చాలా వేగవంతమైన ప్రగతిని సాధిస్తున్నాయన్నారు. ఆ దిశగా కంప్యూటర్స్ విభాగంలోనూ ఊహించని రీతిలో ప్రగతి పరుగులు తీస్తుందన్నారు. ఆ క్రమంలో అందులోని ఉపాధి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. అందుకు ఈ విధమైన నూతన కంప్యూటర్ ల్యాబ్స్ అండగా ఉంటాయని చెప్పారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, తూనికుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యార్థులకు మరిన్ని సదుపాయాలను కల్పించటానికి తమ విద్యాసంస్థ నిరంతరం పాటుపడుతుందన్నారు. అందులో భాగంగానే నూతన కంప్యూటర్ ల్యాబ్ను మరింత ఆధునాతనంగా ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా నిరంతరం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే ఈ విధమైన ల్యాబ్లు మరింత విజ్ఞానాన్ని అందించేందుకు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి హరగోపాల్, ఎస్ఆర్ఎస్వీ బీఈడీ కళాశాల కార్యదర్శి మాజేటి సతీష్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిసి జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

జగ్గయ్యపేట జులై 15 (వార్తప్రభ):జగ్గయ్యపేట డిపోలోని హైర్ బస్సులను వేరే డిపోలకు బదిలీ చేయటాన్ని మరియు డిపోలోని సర్వీసుల డ్యూటీలను మార్పులు చేసి సిబ్బందిని తగ్గించే విధంగా మేనేజ్మెంట్ చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని నిరసన తెలియజేస్తూ జగ్గయ్యపేట డిపోలోని ఉద్యోగ సంఘాలు ఎంప్లాయీస్ యూనియన్ మరియు నేషనల్ మజ్దూర్ యూనియన్ కలిసి జేఏసీగా ఏర్పడి డిపో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ఏ ఆనంద్, రీజనల్ నాయకులు ఎస్ కె హిమామ్, ఎన్. ఎమ్. యు. కార్యదర్శి జి భాస్కరరావు అధ్యక్షులు వి.ఆర్. బాబు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం - జాయింట్ కలెక్టర్!!!

మచిలీపట్నం జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు విన్నవించిన సమస్యలకు నకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ ఎం వాణిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిర్ణీత సమయానికి పరిష్కారం చూపాలన్నారు. నిర్లక్ష్యంతో అర్జీలను పెండింగ్లో ఉంచరాదని అధికారులకు సూచించారు. మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలలో కొన్నింటి వివరాలు: ఆముదాలపల్లి గ్రామ పంచాయతీ మద్దేటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ లేఔట్ లో కొంతమంది అక్రమంగా స్థలం పొందాలని, అక్కడ పక్కా గృహ నిర్మాణం చేపట్టకుండానే అక్రమంగా బిల్లులు పొందారని, నిధులను మంజూరు చేసిన హౌసింగ్, రెవెన్యూ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని బంటుమిల్లి మండలం పల్లికొండ వారి మోడీ గ్రామానికి చెందిన పల్లికొండ వెంకటేశ్వరరావు అర్జీ ద్వారా ఫిర్యాదు చేశారు. తనకు గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో సర్వే నంబర్ 307/3లో 0.10 సెంట్లు భూమి ఉందని, తన స్వాధీన అనుభవ హక్కులో ఉండి, అడంగల్, ఆర్ఓఆర్ లు ఉన్న సదరు భూమి మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ భూమిగా నమోదు కాబడి ఉందని, నిబంధనను తొలగించి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు అవకాశం కల్పించాలని ఆ గ్రామ కాపురస్తుడు అల్లు నరేష్ విజ్ఞప్తి చేస్తూ అర్జీ సమర్పించారు. నాగాయలంక మండలం వర్రచివర గ్రామంలోని ఆక్వా సాగు విద్యుత్ సర్వీసుతో పాటు మీటర్ ను కూడా తొలగించారని, కనీస సమాచారం అందించకుండా తొలగించిన సదరు సర్వీసును పునరుద్ధరించాలని బాపట్ల జిల్లాకు చెందిన మార్పు ధీనమ్మ కోరారు. తన తండ్రి అన్నే వెంకట శివయ్యకు స్వాతంత్ర్య సమరయోధుల కోటాలో కోడూరు మండలం ఉల్లెపాలెం, హంసలదీవి ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని మంజూరు చేసిందని, అందుకు సంబంధించిన పట్టా నకళ్ళను ఇప్పించవలసిందిగా అన్నే సుబ్రహ్మణ్యేశ్వరి అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, డ్వామా పిడి జీవీ సూర్యనారాయణ, డిపిఓ/డిఆర్డిఎ పిడి నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిఐసి జిఎం వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారిణి జే. జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తాన, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఎస్ఓ పార్వతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్ పద్మావతి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీ స్వామి వారికి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన చీరలు, ధోవతీలు బహిరంగ వేలము



జగ్గయ్యపేట జులై 15 (వార్తప్రభ)మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు భక్తులు శ్రీ స్వామి వారికి సమర్పించిన దోవతీలు, అమ్మవార్లకు సమర్పించిన చీరలు జులై 17 బుధవారం తొలి ఏకాదశి రోజు ఉదయం గం.9.00 ల నుండి దేవాలయ ప్రాంగణములో అమ్ముటకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరా దత్తు ఆధ్వర్యములో, కార్యని ర్వహణాధికారిణి మరియు దేవదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలము పాట నిర్వహించబడునని. కావున ఆసక్తి గల భక్తులు పాటలో పాల్గొని స్వామి వారి, అమ్మవార్ల వస్త్రములను పాడుకోవచ్చునని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు.

నాయకులు పోయిన, పార్టీకి కార్యకర్తలే బలం -టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.

శేరిలింగంపల్లి,జూలై 15 (వార్తాప్రభ):బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ మక్తా మహబూబాపేట్ కి చెందిన సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల నరేష్ (చిన్న) ఆదివారం కెటిఆర్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కొంత మంది నాయకులు పోయిన బి.ఆర్.ఎస్ పార్టీ కి వచ్చిన నష్టమేమీ లేదని అన్నారు క్యాడర్ లే మరో లీడర్లు గా మారుస్తానని ఈ సందర్భంగా కెటిఆర్ తెలిపారు రాబోయే కాలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకు వస్తానని హామీ ఇచ్చారు రాబోయే కాలంలో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు అలాగే ముందు యువతకు ప్రాధాన్యమిచ్చి పార్టీని బలోపేతం చేయడం జరుగుతుంది అని తెలిపారు మియాపూర్ 108 డివిజన్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల.నరేష్ (చిన్న) మాట్లాడుతూ కేసీఆర్,కేటీఆర్ నాయకత్వంలోనే తాను పనిచేస్తానన్నారు.రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో విజయం సాధిస్తామన్నారు. రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జగ్గయ్యపేట జులై 15 (వార్తప్రభ)జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో అనుమంచిపల్లి గ్రామానికి చెందిన నల్లమట్ల గోపి అక్కడికక్కడే మృతి చెందారు. చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మురుకుట్ల రామారావు కు నివాళు లర్పించినతెలుగుదేశం నాయకులు

పెనుగంచిప్రోలు జులై 15 (వార్తప్రభ)మండలం, లింగగూడెం గ్రామంలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మురుకుట్ల రామారావు సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.

పేకాటకు అడ్డాగా మారిన ముచ్చినపల్లి

- అధికార పార్టీకి చెందిన వ్యక్తి కనుసన్నల్లోనే
- సమాచారం తెలికూడా పట్టించుకోని పోలీసులు

ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):రెడ్డిగూడెం మండలం, ముచ్చినపల్లి గ్రామ పంచాయతీ పేకాట అడ్డాగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే పేకాట రాయుళ్ళు ముచ్చినపల్లి ని కేంద్రంగా చేసుకొని తమ జూదక్రీడను పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. ఈ పేకాట శిబిరానికి అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి నాయకత్వం వహిస్తూ అన్నీ తానై వ్యవహరించడం చూస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎంతలా వాడుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు.

పక్కరాష్ట్రం నుండి పేకాట రాయుళ్ళు రాక ముచ్చినపల్లి గ్రామం తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు గ్రామం కావడంతో తెలంగాణాకు చెందిన జూదగాళ్ళు మరియు వివిధ ప్రాంతాలకు చెందిన జూదరులు కార్లు, వాహనాలలో వచ్చి వాటిని వేరే స్థలాల్లో పెట్టి ఈ గ్రామాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని అధికార పార్టీకి చెందిన నేత సహకారంతో గ్రామ నడిబొడ్డున ఈ పేకాట శిబిరాన్ని నిర్వహిస్తూ చుట్టుపక్కల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మందూ, విందూ కూడా జనావాసాల మధ్య నిర్వహిస్తున్న ఈ పేకాట శిబిరంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని, అలాగే అధికార యంత్రాంగానికి ఇవ్వాలనే పేరుతో ఒక్కొక్క వ్యక్తి నుండి 3 వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయలు నిర్వాహకులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. జూదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మద్యం, ఆహారం కూడా సరఫరా చేయడం జరుగుతుందని స్థానిక ప్రజలు చెప్పుకుంటున్నారు. మద్యం సేవించి జూదం ఆడుతున్న పేకట రాయుళ్ళు మద్యం మత్తులో ఎవరిని ఏం చేస్తారోననే భయంకూడా ఉన్నట్లు స్థానికులు బెంబేలెత్తుతున్నారు. జనావాసాల మధ్య ఇలాంటి జూదక్రీడలు ఏమిటి అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పేకాట శిబిరాలు గుట్టు చప్పుడు కాకుండా మామిడి తోటల్లో గ్రామ శివారులలో ఉన్న ఖాళీ స్థలాల్లో పేకాట శిబిరాలు నిర్వహించేవారు కానీ సదరు ఈ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఏకంగా తన గ్రామంలోని పేకాట శిబిరం నిర్వహించడంతో గ్రామ ప్రజలు లో ఆందోళన నెలకొంది.. గ్రామాలలో ఇటువంటి సంస్కృతి మునుపెన్నడూ లేదని గ్రామస్తులు గుసగుసలాడుకుంటున్నారు.మండలంలో పలుచోట్ల పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నప్పటికీ.. అధికారులు మాత్రం నామమాత్రపు దాడులతో చేతులు దులుపుకుంటున్నారు.

పట్టించుకోని పోలీసు యంత్రాంగంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే ముచ్చినపల్లి గ్రామంలో పేకాట శిబిరం కొనసాగుతుందని స్థానికపోలీసు యంత్రాంగానికిసమాచారం తెలిసిసప్పటికీఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదేమంటే అక్కడ పేకాట శిబిరం నిర్వహించేది అధికారపార్టీకి చెందిన వారనీ, చూసి చూడనట్లు ఉంటే ముడుపులతో పాటు, అధికార పార్టీ అండ కూడా ఉంటుందనే ఆలోచనతో స్థానికపోలీసులు ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. కనుక ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ముచ్చనపల్లి గ్రామంలో జనావాసాల మధ్య నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

ఐ అండ్ పి.ఆర్. డైరెక్టర్ హిమాంశు శుక్లాను కలిసిన ఫెడరేషన్ నాయకులు

విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్ను శుక్లాను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు సోమవారం ఉదయం 12 గంటలకు ఐ %డ% పి.ఆర్ కార్యాలయంలో గల ఆయన ఛాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించి వివిధ సమస్యల్ని డైరెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వివిధ రకాల నిబంధనలను సడలించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డుల్ని ఇన్ టైం లో రెన్యువల్ చేయాలని, చిన్న పత్రికల విషయంలో జియస్టీ మినహాయింపు యివ్వాలని, జర్నలిస్టులకు పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలని, అక్రెడిటేషన్ కమిటీలో ఫెడరేషన్ కు అవకాశం కల్పించాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు కేటాయించాలని, అర్హులై వుండి దరఖాస్తు చేసుకోని జర్నలిస్టులకు కూడా ఇళ్ళస్థలాల కేటాయింపు విషయం పునరాలోచించాలని, జర్నలిస్టులకు ప్రతి యేటా ఇచ్చే అవార్డుల్ని ప్రకటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, అధ్యక్షులు ఎస్. వెంకట్రావు స్పష్టంగా డైరెక్టర్ హిమాన్ను శుక్లాకు వివరించారు. డైరెక్టర్ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(ఏపీబీజేఏ) రాష్ట్ర కన్వీనర్ వి.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కలిమిశ్రీ, కార్యదర్శి ఎం.బి. నాధన్, ఏపీడబ్ల్యుజేఎఫ్ వెస్ట్ కమిటీ కార్యదర్శి వెంట్రప్రగడ ఉదయ ఫణికుమార్, ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు అబ్దుల్ హలీమ్, సురేష్ బాబు కుర్రా, పటోడి, కొండబాబు, ఆనంద్, బాషా తదితరులు పాల్గొన్నారు.

గాంధిదేశం సోషల్ వేల్ఫర్ కార్యాలయంలో ఘనంగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కే కామరాజర్ జయంతి వేడుకలు

- బెజవాడ రైల్వే స్టేషన్లో కామరాజర్ విగ్రహం ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ లేఖ

విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత కే కామరాజర్ 122 వ జయంతి వేడుకలు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఊర్మిళ నగర్ లోని గాంధిదేశం సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కామరాజర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేటి గాంధీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఓ లేఖ రాశారు.స్వాతంత్ర్య పోరాట యోధుడుకే కామరాజర్ శిలా విగ్రహం విజయవాడ రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కామరాజర్122వ జన్మదిన వేడుక సందర్భంగాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గాంధీ నాగరాజన్ లేఖ,రాశానని గాంధీ తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ 9 సంవత్సరాలు తమిళనాడుముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజర్ తొలి నాళ్ళలో తొమ్మిది సంవత్సరాలు స్వాతంత్ర్య పోరాటంలో జైలులో వున్నారని గుర్తు చేశారు.నెహ్రూకి కామరాజర్ కి వున్న అనుబంధం గుర్తుకుతెచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కే కామరాజర్ విజయవాడ రైల్వేస్టేషన్లో ప్రసంగిస్తూ తమిళన్ అంటే గొప్ప అని భారతీయుడంటేఅంతకన్నా గొప్ప అని తనతన జాతీయ భావాన్ని తొలిసారిగా బెజవాడ లోనే ప్రకటించారు.పైగా మన దేశానికి ఇద్దరు ప్రథమ మంత్రులను ఇచ్చిన "కింగ్ మేకర్ "ఆయన, ఆనాడు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తెచ్చిన ఘనత ఆయనది. అలాగే మద్యం లేని పాలన ఇచ్చిన గణత ఆయనదే మొట్టమొదటి మహిళా ప్రధానిని ఇచ్చిన గణత ఆయనది.ఇలా ఎన్నో ఎన్నెన్నో చేసిన వారు ఆయన అందుకే ఆయనకు "కింగ్ మేకర్ " అని మన భారత ప్రభుత్వంచే ప్రకటించబడ్డారని ఆయన పేరుకొన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విజయవాడ రైల్వేస్టేషన్లో ఆయన శిలావిగ్రహాన్ని నిర్మించాలని, అది ఆంధ్రప్రదేశ్లోఉన్న తమిళ ప్రజలకు ఇచ్చే విలువగాను గుర్తించడం జరుగుతుందని గాంధీ అన్నారు.

గన్నవరంలో ప్రతిష్టాత్మకంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

- అన్ని శాఖలకు సంబందించిన అధికారులతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెల్లువెత్తిన జనం
- ప్రజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తాం
- ప్రజల సమస్యలను నేరుగా పర్యవేక్షిస్తోన్న గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మళ్లీ ప్రారంభమైంది. గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని యస్.ఎమ్ కన్వెన్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తో కలసి ప్రారంభించారు. మరింత జవాబుదారీతనంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని యార్లగడ్డ వెంకట్రావు అధికాలుకు సూచించారు. ఫిర్యాదులు పదేపదే పునరావృతం కాకుండా ప్రణాళికాతో పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి సమస్యలను, ఫిర్యాదులను సమర్పిస్తున్నారు.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పర్యవేక్షణలో కృష్ణాజిల్లా కలెక్టర్? డి.కె.బాలాజీ ఆధ్వర్యంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం గన్నవరంలో ప్రారంభం కాగా వివిధ శాఖలకు సంబందించిన అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా ప్రారంభమైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వినతులను శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు, కలెక్టర్?కు డి.కె.బాలాజీకు నేరుగా సమర్పించారు. వ్యక్తిగత సమస్యలతోపాటు సామాజిక సమస్యలు కూడా ఇందులో ఉన్నాయి.ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, గన్నవరం నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బాధితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారని, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా జవాబుదారి పద్ధతితో పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో పింఛన్కు నోచుకోని అనేక మంది ప్రజలు, దివ్యాంగులు ఫిర్యాదులు చేశారని వాటన్నింటిని సహృదయంతో స్వీకరించి పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన 19 ఫిర్యాదులు

స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకి పరిష్కారం ఖచ్చితం గా ఇవ్వండి

ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ అధికారులు ఆదేశాలు

విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ 19 ఫిర్యాదులు అందుకున్నారు.ప్రజలు తమ సమస్యలు అధికారుల ముందుకు తెలియపరచగా ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్, అధికారులకు శాశ్వత పరిష్కారాన్ని అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. మూడు సర్కిల్లో జోనల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవ్వెన్లో ఉండగా ప్రజలు తమ తమ ఫిర్యాదులను ఇంచార్జ్ కమిషనర్ కి తెలియపరచగా ఏ సర్కిల్ పరిధిలో ఉన్న ఆ సర్కిల్ సమస్యలు కమిషనర్ తో మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే దిశగా ఆదేశాలు ఇచ్చారు. ఈవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో రెండు ఫిర్యాదులు ఎస్టాబ్లిష్మెంట్ కి సంబంధించినవి, మూడు ఫిర్యాదులు ఇంజనీరింగ్, ఐదు ప్రజారోగ్యం, ఆరు పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ, యు సి డి మరియు జేడీ అమృత్ కి ఒక ఫిర్యాదు అందినవి.సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తో పాటు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ వన్ డాక్టర్ సురేష్ బాబు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి ఎస్ ఎస్ సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తి, తో సహా వీడియో కాన్ఫరెన్స్లో జోనర్ కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు రేపు జక్కంపూడి కాలనీ వాసులకు ట్యాంకర్లతో నీటి సరఫరా

విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్ నుండి వైఎస్ఆర్ జక్కంపూడి కాలనీ వెళ్ళు నీటి సరఫరా పైప్ లైన్లు మరమ్మతులు ఉండటం వలన జక్కంపూడి వాసులకు రెండు రోజుల వరకు అనగా మంగళవారం మరియు బుధవారం మంచినీటి సరఫరా ఉండదని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మంచినీటి ట్యాంకర్లతో నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. పైప్లైన్లు మరమతులు జరిగేంతవరకు ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

మున్నేరు డ్యాం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన శాసనసభ్యులు

వత్సవాయి జులై 15 (వార్తప్రభ)పోలంవల్లి గ్రామంలో మున్నేరు డ్యాం వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.ఇటీవలే వత్సవాయి మండలం, పోలంపల్లి మున్నేరు డ్యామ్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జిల్లా కలెక్టర్ సృజన పరిశీలించారు. ఈ సందర్భంలో తాతయ్య రైతులకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారు అని ఈనెల 18న నీటిని వదిలి రైతులకు అందించాలని డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డ్యామ్ వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను సోమవారం తెదేపా నేతలతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య పరిశీలించారు.

అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం ప్రమాద ఘటనలో నలుగురు కు చేరిన మృతుల సంఖ్య

జగ్గయ్యపేట జులై 15 (వార్తప్రభ) మండలం లోని బూదవాడ గ్రామంలో అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారంలో పేలుడు సంభవించిన ఘటనలో సోమవారం ఉదయం మరో వ్యక్తి మణిపాల్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించారు.పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన శ్రీమన్నారాయణ గత వారంరోజులుగా చికిత్స పొందుతు మృతి. ఈ ప్రమాదానికి సంబంధించి నలుగురు కు చేరిన మృతుల సంఖ్య.

తరగని సంతోషమైన పండగ గోరింటాకు వేడుక!!

మహిళల చేతులకు గోరింటాకు ప్రత్యేక ఆభరణం
తెలుగు సాంప్రదాయం ప్రపంచ దేశాలకు తలమానికం
కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి నేత

పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)మహిళల తరగని సంతోషమైన పండగ గోరింటాకు వేడుక అని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. మేరకు సోమవారం సాయంత్రం ఆషాడ మాసం సందర్భంగా రామగుండం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ తదితర ప్రాంతాలలో మహిళలతో కలిసి గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.... ఎర్రగా పండినటువంటి మహిళల చేతులకు గోరింటాకు ప్రత్యేక ఆభరణం అని అన్నారు. తెలుగు సాంప్రదాయం ప్రపంచ దేశాలకు తలమానికం అని కొనియాడారు. గోరింటాకు చేతులకు పెట్టుకుని మురిసిపోయే ఆడపిల్లలకు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించేలా గోరింటాకు వేడుకల విశిష్టతను తెలియజేయాలి అని సూచించారు. ఈ యొక్క గోరింటాకు వేడుకలలో లక్ష్మీ, కళావతి, లావణ్య, ప్రమీల, భాగ్య, సాయి, ప్రియ, స్వప్న, మాధవి, పుష్ప, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

అమ్మ మాట అంగన్వాడీ బాట

– అంగన్వాడీ టీచర్స్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి

దుండిగల్ జూలై 15 (వార్తావభ) : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ అంగన్వాడీ కేంద్రం లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ కార్యక్రమ ఉద్దేశం వివరిస్తూ నేడు స్థానికంగా ప్రైవేట్ ప్లే స్కూల్స్ ఏర్పాటు చేసి అధిక ఫీజులు వసూలు చేసి పట్టి పీడిస్తున్న కమర్షియల్ విద్యా వ్యవస్థ కు గురి కాకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్లకు (బాల్ బడి) పంపించడం వల్ల నైపుణ్యం గల టీచర్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇస్తున్న పౌష్టికాహారం వినియోగించుకొని మహిళలు (గర్భిణీస్త్రీలు,బాలింతలు) బాలబాలికలు తీసుకోవడం వలన ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. అలాగే నూతనంగా చేరిన పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభావతి,శ్రీధర్ అంగన్వాడీ సూపర్ వైసర్ కే రేణుక టీచర్స్ కే సరిత, డి లలితబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో మహోన్నతంగా ఎదగాలి.-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,జూలై 15 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ లోగల

తారానగర్ లోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాల స్కూల్ మానేజ్మెంట్ కమిటీ ఛైర్మెన్ గా 12 సంవత్సరాలు బాధ్యతలు చేపట్టిన రాంచందర్ కి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై రాంచందర్ ని పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.అనంతరం పాఠశాల హెచ్ఎం కార్పొరేటర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గత 12 సంవత్సరాలుగా రాంచందర్ స్కూల్ మానేజ్మెంట్ కమిటీ ఛైర్మెన్ గా బాధ్యతలు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.పాఠశాలలోని పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ పాఠశాల అభివృద్ధి కొరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన చీరలను శానిటేషన్ డిపార్ట్మెంట్ మహిళలకు కార్పొరేటర్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,వార్డ్ మెంబర్ కవిత,లయన్స్ క్లబ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి,స్కూల్ హెచ్ఎం నాగయ్య,పవన్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గాయత్రి, సునీత,పాండు, లక్ష్మినారాయణ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు,రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధుల బహిష్కరణ

జగ్గయ్యపేట జులై 15 (వార్త,ప్రభ)బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులైన పుప్పాల శ్రీనివాసరావు, పిల్లా సుధాకర్, ఎర్రంశెట్టి పూర్ణ మహేష్, అను న్యాయవాదులపై కొంతమంది దుండగులు దాడి చేయడం జరిగింది.ఆ దాడిని ఖండిస్తూ, బెజవాడ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం న్యాయవాదులకు మద్దతుగా జగ్గయ్యపేట బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిస్కరించి, నిరసన చేయటం జరిగింది, ఈ కార్యక్రమం లో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, మాజీ బార్ అధ్యక్షులు బద్దుల వెంకటరామయ్య, పసుపులేటి సత్యశ్రీనివాసరావు, యర్రమసు ధనుంజయ, సీనియర్ న్యాయవాదులు కరణం సరసింహారావు, యం. కృష్ణయ్య, దాసరి నాగేశ్వరావు, కే, శ్రీనివాసరావు, కరిసే రత్నబాబు, శ్రీనివాసవి, జ్యోతి, శేషుకుమారి , అమ్ములు, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశం గర్వించదగ్గ గొప్ప ఇంజనీరు డాక్టర్ కె.ఎల్.రావు

సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రముఖ ఇంజనీరు, విజయవాడ పార్లమెంటు మాజీ సభ్యులు, మాజీ కేంద్ర నీటిపారుదల, విద్యుత్ శాఖామాత్యులు డాక్టర్ కె.ఎల్.రావు 122వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం విజయవాడ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ డాక్టర్ కె.ఎల్.రావు భవన్లో వున్న కె.ఎల్.రావు విగ్రహానికి జలవనరుల శాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర రైతు సంఘాల నేతలతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇదే విషయమై సోమవారం సాయంత్రం విజయవాడ నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజి, శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఇలా ఎన్నో ప్రాజెక్టులు, మద్రాసులోని బ్రిడ్జిని వాడుకలోకి తీసుకురావటం ద్వారా దేశం దృష్టి ఆయనవైపు చూసేలా చేశాయని, డాక్టర్ కె.ఎల్.రావు 1972లోనే గంగా– కావేరి నదుల అనుసంధానం ప్రతిపాదించి నదుల అనుసంధానం ద్వారానే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2015లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టిసీమ ద్వారా కృష్ణా–గోదావరి నదులను అనుసంధానం చేసి కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలలోని 13 లక్షల ఎకరాలకు 2015–2019 వరకు వరికి, చేపల చెరువులకు, రొయ్యల చెరువులకు 358 టి.ఎం.సి.ల గోదావరి జలాలలు అందించటం వలన రైతులకు 45వేల కోట్ల ఆదాయం రావటమే కాకుండా భారతదేశం జి.డి.పి.లో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కె.ఎల్.రావుగారి కృషి వలనే నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్లోని తిరువూరు, నూజివీడు, గన్నవరం, మైలవరం, నందిగామ నియోజకవర్గాల్లో 2.50 లక్షల ఎకరాల ఆయకట్టు కొత్తగా సాగులోకి వచ్చిందని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2017లో చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా . గోదావరి జలాలను తీసుకువచ్చి నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ ను స్థిరీకరించటానికి రు.4900 కోట్లు మంజూరు చేసి రు.2900 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులను పూర్తి చేస్తే గత వై.సి.పి. ప్రభుత్వం నాబార్డునుంచి నిధులు తెస్తామని కథలు చెప్పి గత 5 ఏళ్ళల్లో ఈ పథకానికి నిధులు కేటాయించకుండా నీరుకార్చిందని మండిపడ్డారు. ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ, దిశ నిర్దేశంతో జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తయి 3వ జోనికి గోదావరి జలాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కె.ఎల్.రావు ని స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా ప్రతి ఇంజనీరు ప్రతి సంస్థ ఈ మహానుభావుడ్ని గుర్తుఉంచుకోవాలని, భావితరాలకు, భవిష్యత్తు తరాలకు ఆయన వ్రాసిన ఇంజనీరింగ్ పరిశోధనా గ్రంథాలు, జీవిత చరిత్ర ఈరోజుకు కూడా ఇంజనీర్లకు తెలియజేస్తూ వుంటాయని, ఆంధ్రప్రదేశ్లోని జలవనరుల శాఖలో పనిచేస్తున్న యువ ఇంజనీర్లు క్రమశిక్షణగా పనిచేసి కె.ఎల్.రావు వలే ఆదర్శప్రాయంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్లు యనమద్ది పుల్లయ్య చౌదరి (ఎన్.టి.ఆర్. జిల్లా), గుత్తా శివరామకృష్ణ (కృష్ణాజిల్లా), మైనేని మురళీకృష్ణ (బాపట్ల జిల్లా), రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్లు నాదెళ్ళ చెన్నకేశవరావు, గుండపనేని శ్రీనివాసరావు, ఎన్.టి.ఆర్. జిల్లా రైతు సంఘం నాయకులు కనకపూడి వెంకటేశ్వరరావు, ఇంజనీరింగు నిపుణులు డి.రమేష్ కుమార్, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను

– బాధ్యతగా విధులు నిర్వర్తించండి. సమస్యకు పరిష్కారం చూపండి
– జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన

విజయవాడ పశ్చిమ జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని బాధ్యతతో విధులు నిర్వర్తించి ఉన్నతాధికారులు ప్రజలకు జవాబుదారులుగా వ్యవహరించినప్పుడే లక్ష్యాలు సాధించగలుగుతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ విధులు నిర్వర్తించడంలోనూ ప్రజల సమస్యల పరిష్కారంలోను అలసత్వం ప్రదర్శించే అధికారులను ఉపేక్షించబోనన్నారు. ఉద్యోగులకు అధికారులకు ప్రభుత్వం సెలవులు కేటాయించనప్పటికి వాటిని వినియోగించుకోవడంలో నిర్దిష్టమైన నిబంధనలు ఉంటాయన్నారు. ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా సెలవులు పెడితే వాటిని అనుమతించబోనన్నారు. విధి నిర్వహణ ఎంత బాధ్యతగా నిర్వర్తిస్తే అంతే పారదర్శకంగా ప్రజల సమస్యలను పరిష్కరించలన్న ఆలోచన ధోరణి ఉంటుందన్నారు. విధి నిర్వహణలో అధికారుల పనితీరు ప్రభావం కింది స్థాయి సిబ్బంది పై కూడా పడుతుందన్నారు. ఎప్పటికప్పుడు తాను ప్రతి శాఖపై ప్రత్యేక దృష్టి పెడతానని లక్ష్య సాధనలో జాప్యాన్ని గుర్తిస్తే చర్యలు తీసుకోవడానికి వెనుకాడన్నన్నారు. వార్తా పత్రికలలో వస్తున్న వ్యతిరేక వార్తలపై ఆయా శాఖల అధికారులు దృష్టి సారించి అదేరోజు వార్తకు సంబంధించిన వివరణ నివేదికను అందజేయడంతో పాటు ప్రచురించిన వార్త పత్రికలకు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలనుండి స్వీకరించిన అర్జీలకు నిర్దిష్ట గడువులోపు శాశ్వత పరిష్కారం చూపి ప్రజల మన్ననలు పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వివిధ శాఖలకు చెందిన 95 అర్జీలు స్వీకరించగా వీటిలో రెవిన్యూ –32, మునిసిపల్ కార్పొరేషన్ – 14, పోలీస్ –10, అటవీ శాఖ –1, విద్య శాఖ –9, మత్స్య శాఖ –1, గురుకుల విద్యాలయాల సంస్థ –2, దేవాదాయ –1, డీఆర్డీఏ –8, ఉపాధికల్పన –3, వైద్యఆరోగ్య శాఖ –1, పంచాయితీరాజ్ –7, పౌర సరఫరాలు –2, బీసీ వెల్ఫేర్ –3, రోడ్డు భవనాలు –1 ఉన్నాయన్నారు. ప్రజల నుండి స్వయంగా 45 అర్జీలు, ఆన్లైన్ ద్వారా 50 అర్జీలు స్వీకరించడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్, డీఆర్వో వి. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయ, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫిసర్ టిఇఎం రాజు, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ జె. సుమన్, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, డియంహెచ్ఓ డాక్టర్ ఎం. సుహాసిని, ఐసీడీఎస్ పీడీ జి. ఉమాదేవి, డీఈవో వెంకట సుబ్బారావు, వ్యవసాయ అధికారిణి ఎస్. నాగమణేమ్మ, జిల్లా క్షయ వ్యాధి కంట్రోల్ అధికారిణి డాక్టర్ ఉషారాణి, జిజి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎల్లియం ప్రియాంక, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్సీ డి. వెంకటరమణ, సర్వ శిక్ష అభియాన్ ఉమామహేశ్వర రావు, డీఐపీఆర్వో యు. సురేంద్రనాథ్, వివిధ శాఖలను చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున చేరికలు

– ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. – శాసనసభ్యులు అధికపూడి గాంధీ

శేరిలింగంపల్లి,జూలై 15 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పెట్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండె దయానంద్ ముదిరాజ్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన చూసి ఆకర్షితులై ఈ రోజు పెద్ద ఎత్తున సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు బీఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగినదని,కాంగ్రెస్ పార్టీ లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయలని,ఒక వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని,రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం అని,కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని,ఈ రోజు యువత అంతా కాంగ్రెస్ వైపే ఉంది అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,కంటికి రెప్పలా చూసుకుంటాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని,కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు.అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.మియాపూర్ డివిజన్ అభివృద్ధి కి మీరు,నేను అందరం కలిసి సమిష్టి కృషి చేయాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని,మియాపూర్ డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్,కంది జ్ఞానేశ్వర్, రఘునాథ్,బీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫారూఖ్ జన్మదిన వేడుకలు.

జవహర్ నగర్,జూలై,15:(వార్తా ప్రభ)పాఠశాల విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఫారుఖ్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు, మల్కారం వ్యవస్థాపకులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారుఖ్ జన్మదిన వేడుకలు మల్కారం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూలులో విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కను నాటారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

ఆలయ నిర్వాహకులకు బోనాల చెక్కుల పంపిణీ

మల్కాజిగిరి :జులై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం (ఎండోమెంట్ చెక్కులను) చీఫ్ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి మల్కాజిగిరి వాణి నగర్ విజయ వినాయక ఆలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ నిలిచిందని, అమ్మవారి దయతో, వర్షాలు సమృద్ధిగా కురిసి తెలంగాణ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీసులు పుష్కలంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రేమ్ కుమార్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, మీనా ఉపేందర్ రెడ్డి రాజ్యలక్ష్మీ, సునీత యాదవ్, బి.ఆర్.ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేశ్, మేకల రాము యాదవ్,జి.కే హనుమంత్ రావు, మధుసూధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ వంశీ ముదిరాజ్ , ఉస్మాన్,ఇబ్రహీం లతో పాటు వివిధ పార్టీల నాయకులు ఆలయ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

ప్రతి శుక్రవారం,డ్రై డే.. డ్రైడే.. గా పాటిద్దాం.
– మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్.

జవహర్ నగర్ జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో పరిసరాలను క్లీన్ చేసి, నీటి నిల్వలను ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులతో కలిసి మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, వాటర్ ట్యాంకులలో నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం మార్చాలని, మన చుట్టుపక్కల ప్రాంతాలలో చెత్తా చెదారం లేకుండా శుభ్రపరచి వాటిని మున్సిపల్ చెత్త బండి లో వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విషయంలో పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, వర్షాకాల సీజన్ కాబట్టి దోమలు ఉండకుండా ఎప్పటికప్పుడు మందులు పిచికారి చేస్తూ మలేరియా, డెంగ్యూ, వ్యాధి బారిన ప్రజలు పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సుష్మ, కార్పొరేటర్లు గండి రామచందర్, జమాల్ పూర్ నవీన్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లపు రవి, నాయకులు మనోదర్ రెడ్డి, శ్రీనాథ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్ అలీ, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్ కనిపిస్తేనే రూల్స్!!

– పక్కనే పోలీస్ స్టేషన్ అయినా బేఖాతరు – "ఆర్టీసీ బస్ స్టాండ్ ఎంట్రన్స్"లో ఆటో డ్రైవర్ల ఆగడాలు – ఏమైనా చేసుకోండి , ఎవరికైనా చెప్పుకోండి అని బెదిరింపులు
– ఎవరికి చెప్పాలో తెలియక అయోమయంలో ప్రజలు

పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తావభ ప్రతినిధి)ట్రాఫిక్ పోలీస్ కనిపిస్తేనే రూల్స్ ఫాలో అవుతమన్నట్లుగా ఆటో డ్రైవర్ల తీరు ఆశ్చర్యానికి, ఇబ్బందికి గురి చేస్తున్నది. మరి ముఖ్యంగా రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న మెయిన్ రోడ్డుపై సాయంత్రం అయిందంటే చాలు ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. అలాగే ఆర్టీసీ బస్టాండ్ లోనికి వెళ్లే ఎంట్రన్స్ వద్ద ఆటో డ్రైవర్లు తమ వాహనాలను రోడ్లపైనే అడ్డంగా నిలిపి ఆర్టీసీ బస్సులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎవరైనా రెండు అడుగులు ముందుకేసి ధైర్యం చేసి ఆటోడ్రైవర్లను ఇదేంటి అని ప్రశ్నిస్తే ఏమైనా చేసుకోండి , ఎవరికైనా చెప్పుకోండి అని బెదిరింపులు చేస్తున్నారు. ఎవరికి చెప్పాలో తెలియక అయోమయంలో ప్రజలు, ప్రయాణికులు ఆ ఇబ్బందులను నిత్యం ఎదుర్కొంటూనే ఉన్నారు. కూత వేటు దూరంలో ఉన్న ట్రాఫిక్ పోలీసు సాయంత్రం వేళ ఆర్టీసీ బస్టాండ్ ఎంట్రెన్స్ వద్ద పోలీసు కానిస్టేబుళ్లను విధుల్లో పెట్టి సమస్యను పరిష్కరించాలనే డిమాండ్ నిత్యం వ్యక్తం అవుతున్నది.

జియో,ఎయిర్ టెల్ రీఛార్జి భారాలకు నిరసనగా కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా...

● బిఎస్ఎన్ఎల్ కి 4జి, 5జి నెట్ వర్క్ సేవలు అందించాలని డిమాండు ● ప్రధాని మోడీ , అంబానీ కుటుంబ వివాహ వేడుకకు కానుకగా ప్రజలపై భారాలకు అనుమతి ఇచ్చారా అని ప్రశ్న...

కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) : మొబైల్ నెట్ వర్క్ వినియోగదారులపై జియో, ఎయిర్ టెల్ రీఛార్జి భారాలు పెంపుదలకు నిరసనగా కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నేత కె.సత్తిరాజు,నగర కన్వీనర్ పలివెల వీరబాబు, ట్రేడ్ యూనియన్ నాయకులు చెక్కల రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రధాని మోడీ అంబానీ కుటుంబ వివాహ వేడుక సందర్భంగా కానుకగా ప్రజలపై భారాలు వేయడానికి అనుమతి ఇచ్చారా అనే అనుమానం కలుగుతుందన్నారు. ప్రస్తుతం నీరు, పాలు వంటి నిత్యావసరాల్లో కమ్యూనికేషన్ కూడా చేరిందన్నారు. ఒకపూట భోజనం లేకపోయినా పర్వాలేదు గాని మొబైల్ సేవలు లేకుండా మానవ మనుగడ అసాధ్యమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజల అవసరాన్ని అవకాశంగా తీసుకుని ప్రైవేటు నెట్ వర్క్ అయిన జియో, ఎయిర్ టెల్ వంటి సంస్థలు రీఛార్జి భారాలను 12 నుండి 25 శాతం పెంచడం చాలా దారుణమన్నారు. మరో పక్క బిఎస్ఎన్ఎల్ కి 4జి, 5జి నెట్ వర్క్ సేవలు 2023 నవంబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని కేంద్ర పాలకులు చెప్పిన మాటలు నీటి మూటలు గా మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను దెబ్బకొట్టి, కార్పొరేట్ కంపెనీల సంపద పెంచడమే బిజెపి దేశభక్తా అని ప్రశ్నించారు. తక్షణమే జియో, ఎయిర్ టెల్ పెంచిన రీఛార్జి భారాలు తగ్గించాలని, బిఎస్ఎన్ఎల్ కి 4జి,5జి సేవలకు అనుమతి ఇవ్వాలని డిమాండు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ రంగ రక్షణకు జరుగుతున్న ఉద్యమాలను బలపరచాలని ప్రజలకు సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ధర్నా అనంతరం స్పందనలో ఆర్.డి.ఓ.ఇట్ల కిశోర్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు.యునైటెడ్ ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు మోతా కృష్ణమూర్తి ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలుపుతూ ప్రభుత్వ రంగం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు నర్ల ఈశ్వరి,రాణి, తలుపులమ్మ,అనపర్తి ఏడుకొండలు,వెంకట్రావు, చిరంజీవి,సత్యనారాయణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ సమస్యలపై ఎంపీ హరీష్ మాధుర్ దృష్టికి శరత్ బొజ్జ

అమలాపురం,జూలై 15 (వార్తాప్రభ) : అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ని బహుజన్ టీచర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి బడుగు బలహీన వర్గాల పిల్లలకు కేంద్రీయ విద్యాలయాలో సీట్లను పెంచి బహుజన పిల్లలకు న్యాయం చేకూర్చాలని ఎంపీని కోరడం జరిగింది అయితే ఈ విషయానికి ఆయన స్పందిస్తూ ఖాళీలను ప్రిన్సిపాల్ తో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ కేంద్రీయ విద్యా విధానాల ఆవశ్యకతను తెలుసుకొని వచ్చే సంవత్సరం కోటాను పెంచే విధంగా తాను కృషి చేస్తానని, అంతేకాకుండా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్ సి ఆర్ టి ప్రవేశపెట్టిన హిందీ టెస్టు బుక్ ని ఆ హిందీ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు హిందీని పరిచయం చేయాలనేటటువంటి ఉద్దేశంతో త్రిభాషా సూత్రాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అయితే దీనికి అనుగుణంగా పిల్లలకు సిలబస్ ని రూపొందించవలసిన అవసరం ఉంది అయితే ప్రస్తుతం ఉన్నటువంటి పాఠ్యపుస్తకాల్లో విద్యార్థులకు హిందీని దూరం చేయడమే కాకుండా తెలుగు ఇంగ్లీష్ కూడా అదే మాదిరిగా ఉన్నాయని ఈ విద్యా విధానంలో మార్పుతీసుకురావాలనే ఉద్దేశంతో బహుజన టీచర్ అసోసియేషన్ ఈ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లింది వర్ణమాల నేర్చుకునే స్థాయిలో నుండి సరళమైన స్థాయిలో బోధించాలి గాని కఠినమైన పదాలతో పిల్లవాడి మానసిక స్థితి దూరంగా చదువుకు దూరంగా తీసుకెళ్లేటటువంటి పరిస్థితి చక్కని సరళమైనటువంటి భాషలో భాషా బోధన జరిగినట్లయితే 10వ తరగతి తర్వాత ఐఐటీ త్రిబుల్ ఐటీ ఫౌండేషన్ కోర్సుల్లో భాషాపరమైనటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడొచ్చని బహుజన టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు శరత్ బొజ్జ వివరించడం జరిగింది.

తల్లిదండ్రులు దైవ సమానులు డా. చప్పిడి

కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలాగే పెంకె గోవిందరాజు అధ్యక్షతన క్లబ్ సభ్యులు దంగేటి సత్తిబాబు తండ్రి దంగేటి చిన్న సత్తిరాజు 7వ వర్ధంతి సందర్భంగా తూరంగి జనావళి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనం (శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ అలై డా.ఛప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానం అని తల్లిదండ్రులను మనం గౌరవంగా చూసినప్పుడే మన జన్మకు సార్థకత ఏర్పడుతుందని ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధాశ్రమాల్లో అనాధాశ్రమాల్లో చేర్పిస్తున్నవారు వారి చివరి రోజుల్లో కూడా అటువంటి జీవితమే గడపాల్సి వస్తుందని అన్నారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు తంగేటి సత్తిబాబు వారి తండ్రి వర్ధంతి సందర్భంగా ఈ వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం వృద్ధులకు అతిథులు చేతుల మీదుగా భోజనాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ కిరణ్ కుమార్,పెంకె శివకుమార్, దంగేటి సాయికుమార్,గుబ్బల శ్రీధర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నానాజీకి పవన్ కళ్యాణ్ సత్కారం

కాకినాడ రూరల్,జూలై 15 (వార్తాప్రభ) : ఎమ్మెల్యే పంతం నానాజీని సత్కరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన జనసేన పార్టీ శాసన సభ్యులను ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఘనంగా సత్కరించారు.రాష్ట్ర అధిష్టానం ఘనంగా ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులు పంతం నానాజీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , పంతం నానాజీని శాలువా కప్పి కూరగాయలతో కూడిన బుట్టను అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు,మంత్రులు, శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో మైదుకూరు శాసనసభ్యులుగా ఎన్నికైన పుట్టా సుధాకర్ యాదవ్ ను హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి అభినందిస్తున్న యాదవ నాయకులు ఎం వెంకటరమణ యాదవ్, ప్రభాకర్ యాదవ్, జగన్మోహన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సుబ్బరాయుడు యాదవ్,తదితరులు

-హైదరాబాద్,జూలై 15 (వార్తాప్రభ) :

ముద్రగడ మీకు కాపుల గురించి మాట్లాడే అర్హత లేదు

● చంద్రబాబు, పవన్ లను విమర్శిస్తే గుణపాఠం చెబుతాం ● ముద్రగడ తీరుపై రాంబాబు ధ్వజం

కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) : 1999లో కాకినాడ ఎంపీగా పునర్జన్మించిన సీఎం చంద్రబాబును, రూ.30 కోట్లు సొంత నిధులను కౌలు రైతులకు పరిహారం అందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను విమర్శించే స్థాయి నీకు లేదని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభ రెడ్డి తీరుపై ఉభయ తూర్పుగోదావరి జిల్లా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోకేడ రాంబాబు ధ్వజమెత్తారు. ముద్రగడ పద్మనాభ రెడ్డిగా పేరు మార్చుకున్న నీకు కాపు రిజర్వేషన్ల అంశంపై మాట్లాడే హక్కు ఎక్కడిది అంటూ రాంబాబు పద్మనాభంను విమర్శించారు.కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయం బయట ముద్రగడ కాపు రిజర్వేషన్లపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై మాట్లాడిన తీరును నిరసిస్తూ గోకేడ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ముద్రగడ మాట్లాడే తీరుకు చేస్తున్న పనులకు ఏమాత్రం పొంతన ఉండదన్నారు. ఆయనతో పాటే రాజకీయాల్లోకి వచ్చిన చంద్రబాబు, వైయస్ రాష్ట్ర స్థాయిలో ఎలా ఎదిగారో ఆయన తెలుసుకోవాలన్నారు. ఆయన వ్యవహరిస్తున్న తీరే ఆయన పాతాళంలోకి పోవడం కారణమంటూ ముద్రగడను విమర్శించారు. 2009 నుంచి 2024 వరకు కాపులకు ఎటువంటి రిజర్వేషన్ ఇవ్వను అని చెప్పిన జగన్ తీరుపై ఏనాడు మాట్లాడకుండా నిమ్మకుండి పోయారన్నారు. పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పోటీ చేస్తానంటే మద్దతు ఇవ్వకుండా అతన్ని ఓడించి పేరు మార్చుకుంటానంటూ శపథం వెనుక కారణాలు ఏంటో బయటకు చెప్పాలన్నారు. ప్రత్తిపాడు, జగ్గంపేటలలో పోటీ చేయకుండా 2009లో ముద్రగడ పిఠాపురం నుండి పోటీ చేస్తే అక్కడ ప్రజలు చిత్తుగా ఓడించిన సంఘటనను గుర్తు చేశారు. కాపు రిజర్వేషన్లు అంశంపై చంద్రబాబునే ఆయన లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారని అంత ముందు జగన్ హయాంలో కాపు రిజర్వేషన్ల విషయాన్ని ఎందుకు మాట్లాడలేదో వెనుక మర్మాన్ని తెలియజేయాలని ముద్రగడను రాంబాబు డిమాండు చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్న హయాంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపులకు రుణాలు, విదేశీ విద్యను అందించారని అలాగే ఐదు శాతం ఇడబ్ల్యూఎస్ వాటాగా కేంద్రాన్ని కూడా పంపిన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఈ విధంగా కాపులకు మేలు చేసిన చంద్రబాబును కాకుండా అన్యాయం చేసిన జగన్ వైపు ముద్రగడ ఎందుకు పని చేశారో చెప్పాలన్నారు. అతను మాత్రమే ఉన్నత స్థాయిలో ఉండాలని మిగిలిన కాపు నాయకులు నాశనం అవ్వాలని కోరుకునే మనస్తత్వం గల వ్యక్తి ముద్రగడ అని అన్నారు. అతని తీరు వల్ల తునిలో రైలు దహనం అయిందని దానికి ఎంతోమంది కాపు యువత ఇబ్బందులకు గురి అయ్యారని గోకేడ చెప్పారు. ఇప్పటికైనా ముద్రగడ రెడ్డి కులంగా మార్చుకున్నారని ఇక కాపు కులం గురించి మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. తాము కాపు సంక్షేమ సంఘం తరపున 2012 సంవత్సరంలో విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కావాలంటూ సభ నిర్వహించామని దాని ఆధారంగానే చంద్రబాబు పలు సంక్షేమ కార్యక్రమాలను కాపుల అభివృద్ధి కోసం చేశారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ లపై విమర్శలు మానుకోవాలని లేనిపక్షంలో ముద్రగడ పద్మనాభ రెడ్డికి బుద్ధి చెబుతామంటూ రాంబాబు హెచ్చరించారు. అనంతరం కాపు రిజర్వేషన్లపై ముద్రగడ వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా కాపు యువత నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాపు యువత ముమ్మిడి విష్ణు, నాగుమళ్ళ బెనర్జీ, పెద్దిరెడ్డి ఆదిత్య, అడపా అర్జున్, దారపురెడ్డి కిషోర్, పసుపులేటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' కాంపైన్ ను ప్రారంభించిన ఐటిసి మంగల్ దీప్

తిరుపతి,జూలై 15 (వార్తాప్రభ) : భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐ టి సి మంగల్దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' (మనస్ఫూర్తిగా భగవంతునితో మాట్లాడండి) ను అనగా 'భగవంతుడ్ని మీకు సన్నిహితమైన వ్యక్తిగా చేయండి' అని అర్థం ఇచ్చే తమ కాంపైన్ ను ప్రకటించింది. ఈ విలక్షణమైన కాంపైన్ భగవంతునితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం చేస్తుందని కాంపైన్ విడుదల గురించి ఐటీసీ మ్యాచెస్ & అగరబత్తి బిజినెస్ (ఎంఏబీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు. ఇది మనస్ఫూర్తిగా సంభాషణలు చేసే ఇద్దరు సన్నిహిత వ్యక్తుల మధ్య ఉన్న సంబంధంలాగా మనుష్యులు భగవంతునికి మధ్య సంబంధాన్ని ఉదాహరిస్తుందన్నారు. ఈ కాంపైన్ తో, బ్రాండ్ కొత్త స్థానం అనుసరిస్తుందనీ, దీనిలో విభిన్నమైన జీవితాలు, సంస్కారాలు, నమ్మకాలు, ఆధ్యాత్మికత, భక్తిని వ్యక్తీకరించే మార్గాలు ఉంటాయన్నారు. ఈ కాంపైన్ ను లక్ష్యభరితమైన ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్ ను ఐ టి సి మంగల్దీప్ విడుదల చేసిందన్నారు. ఈ కాంపైన్ గురించి ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి మాట్లాడుతూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 10 జులైన నుండి ప్రసారమయ్యే ఫ్లాగ్ షిప్ టీవీసీ (యాడ్) విడుదల చేసిందన్నారు. ఈ కొత్త స్థానం గురించి ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ కార్యకలాపాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

సైనికుడి సన్మానం దేశానికి చేసినట్టు..

● ఆర్మీ జవాన్ కు ఘన సన్మానం

ఎమ్మిగనూరు,జూలై 15 (వార్తాప్రభ) : ఎమ్మిగనూరు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన బండా సత్యనారాయణ ఇండియన్ ఆర్మీ లో సేవలందించి పదవి విరమణ పొంది ఎమ్మిగనూరు కు రావడంతో సోమవారం ఆయనకు ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు,క్రీడాకారులు,మిత్రులు వారి కుటుంబ సభ్యులతో కలిసి బిఎస్ఎఫ్ జవాన్ ను ఘన స్వాగతం పలికారు. దేశం కోసం కుటుంబాన్ని వదిలి 22 సంవత్సరాల పాటు సేవాలందించి తిరిగి రావడంతో పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేదికలో తెదేపా నాయకులు రామకృష్ణనాయుడు, రంగస్వామిగౌడ్, వైసిపి నాయకులు పాల శ్రీనివాసరెడ్డి ప్రిన్స్ సేవా సమితి అధ్యక్షుడు వహీద్, విజేత నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు లచ్చప్ప, డిప్యూటీ తహశీల్దార్ విజయ్, లు కలిసి దుస్సాలువలు పూలమాలలతో జ్ఞాపిక ను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం సోమప్ప సర్కిల్, వైఎస్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి బాణసంచా పేల్చి వీవర్స్ కాలనీ తన ఇంటికి చేర్చారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..సైనికుడి కి సన్మానం దేశానికి చేసినట్టేనన్నారు. దేశ సరిహద్దుల్లో ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న ఆర్మీ ఉద్యోగం పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్,శ్రీధర్,వెంకటేష్,రెహ్మాన్,శ్రీనివాసులు,పెద్దఈరన్న,శ్రీరామ్,సిజి. ఈరన్న,చాంద్,ఓంకార్,కర్ణ,చంద్ర మోహన్,వీరశేఖర్,మాదన్న,అశోక్,సర్తాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడు కేసులను ఛేదించిన పోలీసులు

● నాలుగు లక్షల విలువ గల 133 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం ● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ●జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

కాకినాడ, జూలై 15 (వార్తాప్రభ) : కాకినాడ సిటీ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను కాకినాడ పోలీసులు ఛేదించినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. అలాగే కాకినాడ వన్ టౌన్ పరిధిలో జరిగిన బంగారు వస్తువుల దొంగతనం కేసును చేధించి సుమారు నాలుగు లక్షల విలువగల133 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చెప్పారు. ఈ విషయాలపై కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సోవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత నెల 26వ తేదీన రాజాజీ వీధిలో బంగారు దుకాణం నడుపుతున్న సుధీర్ కుమార్ చౌహన్ అనే వ్యక్తి బంగారు వస్తువులు వేరు వేరు ప్రదేశాల్లో తయారు చేయించి వాటిని కాకినాడలో అమ్ముతున్నారని గత నెల 26వ తేదీన రంగనాధన్న అనే వ్యక్తి బంగారు వస్తువులు తీసుకుని కోయంబత్తూరు నుండి వచ్చినట్లుచెప్పారు. ఆ వస్తువులు తయారీ ఫిర్యాది చౌహాన్కు నచ్చకపోవడంతో వాటిని తిరిగి అతనికి ఇచ్చి రంగనాథన్ను సామర్లకోటలో రైలు ఎక్కించటానికి 26వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరికి వచ్చారన్నారు. అక్కడ ఫిర్యాది వద్ద ఉన్న బ్యాగును కత్తిరించి ఆ బ్యాగులో ఉన్న నాలుగు లక్షల విలువచేసే 133 గ్రాములు బంగారంను దొంగతనం చేసినట్లుగా చౌహాన్ ఫిర్యాదు ఇచ్చారన్నారు. దీనిపై వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా సోమవారం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న సహకార బ్యాంకు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న విశాఖపట్నంనకు చెందిన అరటికట్ల తారకేశ్వరరావు, కరణం సత్తిబాబులను అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద ఉన్న సుమారు నాలుగు లక్షల విలువ చేసే 133 గ్రాములు బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే కాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13వ తేదీన కాకినాడ చిట్టిబోయిన ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి కుంభాభిషేకం వద్ద చేపలు కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ను అడ్డుగా ఆపి అతన్ని భయపెట్టి బెదిరించి 30 వేల రూపాయలు లాక్కుని పారిపోయాడన్నారు. దీనిపై పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేయగా పోలీసుల సహకారంతో శనివారం తిరుపతికి చెందిన వాయిల వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అరెస్టు చేశామని, అతని నుండి నగదును రికవరీ చేసే సమయంలో వెంకటేశ్వర్లు బండిలో తెల్లకోటు, స్టెతస్కోప్ ఉండడంతో ముద్దాయిని విచారించామన్నారు. ఈ విచారణలో ముద్దాయి వెంకటేశ్వర్లు తాను చాలా చోట్ల ప్రభుత్వ ఉద్యోగునని, డాక్టర్గా పనిచేస్తానని చెప్పి అనేక మోసాలకు పాల్పడ్డారన్నారు. వెంకటేశ్వర్లుని ఆర్గనైజర్ క్రిమినల్గా గుర్తించి అతన్ని రిమాండ్కు పంపించినట్లు చెప్పారు. అలాగే కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17వ తేదీన చెందిన వెంకటేశ్వరరావు అనే వ్యక్తి పోలీస్ స్టేషన్కి వచ్చి కాకినాడ రేచర్ల పేటకు చెందిన తెలుగు రాజేష్, వలసపాకలకు చెందిన బక్కే కిషోర్ అనువార్లు తన దగ్గరకు వచ్చి ఒక్కొక్కరికి రోజుకి రెండు కార్లు, సెల్ఫ్ డ్రైవింగ్ రెండు వేలు అద్దె చెల్లించేలాగా మాట్లాడి తన వద్ద ఉన్న కార్లను తీసుకెళ్లారన్నారు. ఆ తర్వాత వారం రోజుల తర్వాత నుండి అద్దె సక్రమంగా చెల్లించకుండా అద్దె కోసం అడిగితే కాలయాపన చేయడంతో పోలీసులకు వెంకటేశ్వర ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై పోలీసులు విచారణ చేయగా రెండు కార్లు వేరే వారి వద్ద తాకట్టు పెట్టి దీనికి ఒక్కొక్కటి లక్ష రూపాయలు చొప్పున తీసుకున్నట్లు తెలియ జేసారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి విచారించగా గతంలో వీరు ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు గుర్తించడంతో తెలుగు రాజేష్, బక్కే కిషోర్లను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇదే తరహాలో వీరు ఏడు కారులను వారి వద్ద నుండి రికవరీ చేసి ఆ కార్ల యజమానులకు అందించినట్లు తెలిపారు. తాను ఎస్పీగా చేసిన సుమారు ఏడాది కాలం కాకినాడ జిల్లా ప్రజల ఆదరణ పొందాలని ఆనందంగా గుంటూరు జిల్లాకు ఎస్పీగా బదిలీపై వెళ్లడం సంతోషం కలిగించిందని సతీష్ కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీగా సేవలందించి బదిలీపై వెళ్తున్న సతీష్ కుమార్ను దూసర్లపూడి రమణరాజు శాలువా వేసి దేవుని చిత్ర పటాన్ని అందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఎంవిజే భాస్కరరావు, కాకినాడ డిఎస్పి కే హనుమంతరావు, పోర్టు సీఐ విఎల్వికే సుమంత్, వన్ టౌన్ సిఐ వి సురేష్ బాబు, త్రీ టౌన్ సిఐ కే భగవాన్, ఎస్సైలు పి చినబాబు, ఓ పుల్లయ్య, కానిస్టేబుళ్లు, హెచ్సీలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ సూచన -కొడాలి నాని నిర్ణయం వాయిదా..!!

గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) : వైసీపీ ఫైర్ బ్రాండ్ కొడాలి నాని మౌనంగా ఉంటున్నారు. అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, టీడీపీ లక్ష్యం విరుచుకుపడ్డ నాని తాజా ఎన్నికల్లో ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని గతంలోనే నాని ప్రకటించారు. ఇక, ఇప్పుడు వరుస కేసులు నమోదవుతన్న వేళ కొడాలి నాని పార్టీ అధినేత జగన్ తో సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణ పైన చర్చించారు. ఆ తరువాత కొడాలి నాని రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు.

నాని కీలక ప్రకటన.. కొడాలి నాని 2024 ఎన్నికలే తనకు చివరి ఎన్నికలని గతంలో స్పష్టం చేసారు. 2029 ఎన్నికల్లో తాను పోటీ చేయనని ప్రకటించారు. అయితే, తాజా ఎన్నికల్లో కొడాలి నాని ఓడిపోయారు. కొద్ది రోజులుగా కొడాలి నాని పైన వరుసగా కేసులు నమోదువుతున్నాయి. కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ కోసం అభ్యర్థిస్తున్నారు. ఈ సమయంలో కొడాలి నాని గతం కంటే భిన్నంగా పూర్తిగా మౌనం పాటిస్తున్నారు. ఇక.. నాని గతంలో చేసిన ప్రకటన ఆధారంగా నాని రానున్న రోజుల్లో రాజకీయంగా పూర్తిగా దూరం అవుతారంటూ ప్రచారం మొదలైంది.

జగన్ సూచనలతో.. సమయంలో కొడాలి నాని తాజాగా మాజీ సీఎం జగన్ తో సమావేశమయ్యారు. తాజా పరిణామాల పైన చర్చించారు. ప్రస్తుతం పార్టీకి అండగా ఉండాల్సిన అవసరం ఉందని ముఖ్య నేతలకు జగన్ సూచించారు. దాడులు ఎదుర్కొంటున్న కేడర్ కు భరోసా ఇవ్వాలని నిర్దేశించారు. తాను జిల్లాల పర్యటనలకు వెళ్తానని వెల్లడించారు. జగన్ తో భేటీ తరువాత జిల్లాలో కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్లాలని కొడాలి నాని నిర్ణయించారు. మేరకు పేర్ని నానితోనూ చర్చలు చేసారు. పార్టీ పరంగానూ కార్యక్రమాలు నిర్వహించాలని డిసైడ్ అయ్యారు.

నాని నిర్ణయం ఏంటి.. మరో వైపు కొడాలని నానికి వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే ఆయనపై పలు కేసులు నమోదు అయ్యాయి. కొడాలి నానితోపాటు ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, నాటి జాయింట్ కలెక్టర్ (జేసీ) మాధవీలతపై పోలీసులు కేసు పెట్టారు. ఈ మేరకు దుగ్గిరాల ప్రభాకర్ అనే వ్యక్తి వీరి ముగ్గురుపై ఫిర్యాదు చేశారు. దీంతో వారిపై గుడివాడలో కేసు దాఖలైంది. తమను బెదిరించి బలవంతంగా రాజీనామాలు చేయించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కొడాలి నానిపై గుడివాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసులో నాని హైకోర్టును ఆశ్రయించారు. నోటీసులు ఇచ్చి విచారించాలని కోర్టు సూచించింది. కేసులు..రాజకీయంగా ఉక్కిరి బిక్కిరి అవుతున్న కొడాలి నాని ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

ఎంపీ బాలసౌరిని సత్కరించిన మున్సిపల్ మాజీ చైర్మన్ హన్ను

పెడన,జూలై 15 (వార్తాప్రభ) : బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరిని మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం(హన్ను) ఘనంగా సత్కరించారు. స్థానిక తోట మూలలోని పెడన ఫంక్షన్ హాల్ లో కూటమి కార్యకర్తల సమావేశం సందర్భంగా ఈ సన్మానం జరిగింది. గడచిన ఎన్నికల్లో బాలసౌరి ఘన విజయం సాధించిన నేపథ్యంలో అభినందించడంతో పాటు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎలాంటి విభేదాలు లేకుండా టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు సమైక్యంగా పనిచేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు

సీఎం చంద్రబాబు చూపుతోనే డెల్టా ప్రజలకు నీటి కష్టాలు తొలిగాయి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● గుడివాడ ఛానల్ వద్ద గోదావరి నీటికి హారతులిచ్చి, పూజలు చేసిన ఎమ్మెల్యే రాము..

గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) : గుడివాడ పట్టణం పామర్రు రోడ్డులో గల గుడివాడ ఛానల్ (పెద్ద కాలువ)లో పట్టిసీమ నీటికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హారతులు ఇచ్చి.. శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ ఛానల్ ద్వారా ప్రవహిస్తున్న నీటి సరఫరా వివరాలను ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ముందుచూపు విజన్ కు పట్టిసీమ నిదర్శనమైతే.. జగన్ అరాచక పాలనకు అమరావతిలోని పరిస్థితులు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన గత రివ్యూ సమావేశం మేరకు.. గుడివాడ ప్రాంత త్రాగు మరియు సాగునీటి అవసరాల కోసం 4వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన సీఎం చంద్రబాబుకు ప్రజల తరఫున ఎమ్మెల్యే రాము కృతజ్ఞతలు తెలియచేశారు. పట్టిసీమ నీటితో కళకళలాడుతున్న గుడివాడలోని కాలువలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. గోదావరి నీటితో డెల్టా శివారు గ్రామాలకు సైతం ప్రజలకు సాగు త్రాగునీరు అందుతుందన్నారు. గుడివాడ ప్రజలకు ప్రస్తుతం రోజు విడిచి రోజు త్రాగునీరు అందిస్తున్నామని.. మరో మూడు రోజుల్లో నిత్యం త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని.. హెడ్ వాటర్ వర్క్స్ లో రెండు 40హెచ్‌పి మోటర్లు, పది 10హెచ్‌పి మోటార్లతో పట్టిసీమ నీటిని హెడ్ వాటర్ వర్క్స్ చెరువులోకి తోడుతున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు. అభివృద్ధికి దిక్సూచి అయిన చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో రాబోవు ఐదేళ్లలో ప్రజలందరూ చూస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఇరిగేషన్ డి.ఈ. భరత్, ఏ.ఈ. అరుణ్, టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, గోకవరపు సునీల్, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు చేసే కృషిలో.. ప్రజలు కూడా భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● పరిసరాల పరిశుభ్రత, సిజనల్ వ్యాధుల నియంత్రణకు.. మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము

గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) : గుడివాడ పట్టణంలోని పరిసరాల పరిశుభ్రత మరియు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ సుబ్రహ్మణ్యం, పురపాలక సంఘ శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు. తొలుత వార్డుల వారీగా పరిసరాల పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఈ సందర్భంగా దోమలు మరియు వ్యాధులకు కారకమైన క్రిముల నిర్మూలనకు క్రమం తప్పకుండా ప్రతి వీధిలో ఫాగింగ్.. స్ప్రేయింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే రాము ఆదేశించారు. అలాగే రోడ్లపై ,ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిలవకుండా శానిటేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు పారదర్శకంగా ఉండాలని.. కింద స్థాయి సిబ్బంది నుండి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని.. సచివాలయ కార్యదర్శుల సేవలను కూడా వినియోగించుకోవాలని సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు. టీడ్కో జగనన్న కాలనీలలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి 30 మంది కార్మికులను నియమించేలా.. పురపాల శాఖకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో అనుమతులు వస్తాయని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు, మున్సిపల్ డి.ఈ. ప్రవీణ్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ ఏ.ఈ.లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. గుడివాడలో డెంగ్యూ బారిన పడి నా తల్లి చికిత్స పొందుతున్నారని.. నియోజకవర్గంలోని మరొకరు ఈ వ్యాధి బారిన పడి బాధపడకూడదనే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల సక్రమ నిర్వహణకు ప్రత్యేకంగా దృష్టి పెట్టామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వ్యాధులకు కారణమయ్యే దోమలు మరియు క్రిములను నిర్మూలించేలా మలాతీన్, యం.యల్ అయిల్, బైటెక్స్, తిమోఫాస్ మందులను అవసరమైన మోతాదులో సిద్ధం చేశామని.. పట్టణంలోని ప్రతి వీధిలో దోమల నియంత్రణకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతకు మున్సిపల్ సిబ్బంది చేస్తున్న కృషిలో.. ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని.. అవగాహన రాహిత్యంతో కొందరు చేసే పనుల వల్ల మున్సిపల్ సిబ్బంది ఎంత కష్టపడినా పరిస్థితి యథాస్థితికి వస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు.

సామాజిక చైతన్యాన్ని ప్రభోధించిన కవి "జంధ్యాల పాపయ్య శాస్త్రి"

గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) : సమాజ హితాన్ని కాంక్షించి చైతన్య రేఖలను ప్రోత్సహించే విధంగా కీర్తిశేషులు కరుణ శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి రచనలు ఉన్నాయని ప్రముఖ ఉపన్యాసకురాలు డాక్టర్ వెలివోలు నాగ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం భారతీ సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ వేదికలో కరుణశ్రీ రసార్ద్ర హృదయం అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ జాతీయ భావాలు,నైతిక విలువలు కరుణశ్రీ రచనల్లో తొణికిసలాడాయి అన్నారు. ఆయన రచించిన ప్రతి కావ్యంలో సామాజిక సందేశం ఇమిడి ఉంది అన్నారు. భారతీ సమితి అధ్యక్ష, కార్యదర్శులు డి.ఆర్.బి ప్రసాద్, మోకా మాధవరావుల ఆధ్వర్యాన ఉపన్యాసకురాలు నాగరాజ్యాలక్ష్మి ని సత్కరించారు. ముందుగా ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగ అధ్యక్షురాలు పోకూరి రాజేశ్వరి, డైట్ విశ్రాంత ప్రధానాచార్యులు ఎమ్.వి.జి ఆంజనేయులు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా నాయకులు గాదె మోహన్ బాబు, సమితి గౌరవ సలహాదారు కె.ఎస్.అప్పారావు, పూర్వపు కార్యదర్శి డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, జన్ను చిరంజీవి రావు, కోశాధికారి అవిర్నేని వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి చోడవరపు రూప, దుగ్గిరాల ఆనంద మోహన బోస్, కోగంటి గాంధీబాబు, వంగా శ్రీనివాస్, ఎంఎస్వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కేంద్రమంత్రి పద్మ భూషణ్ డాక్టర్ కానూరి లక్ష్మణరావు 122వ జయంతి రాష్ట్ర జన వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే బోండా ఉమాలు విచ్చేశారు. ఆయనకి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సమైక్య అధ్యక్షులు ఆళ్లగోపాలకృష్ణ, మాజీ తూర్పు కృష్ణా డెల్టా చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), కే నరేంద్ర తదిరులు రైతులు రైతు నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

–గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :

జూనియర్ ఎన్టీఆర్ తర్వాతే మహేష్ బాబు, అల్లు అర్జున్

యంగ్ టైగర్ బిరుదుతో పాపులర్ అయిన జూనియర్ ఎన్టీఆర్ గురించి పరిచయాలు అవసరంలేదు. అతి చిన్న వయసులోనే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి స్టార్ హీరో అయ్యారు. తన నటనతో, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న హీరోల్లో నవరసాలు పోషించగలిగేది జూనియర్ ఎన్టీఆర్ ఒక్కడే అని చెప్పొచ్చు. సీనియర్ నటుడు, విభిన్నమైన పాత్రలతో అందరినీ అలరించిన కోట శ్రీనివాస్ ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ తర్వాతే మిగతా హీరోలని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు.

నవరసాలను పోషిస్తాడు నటన, నృత్యం.. ఇలా అన్ని విభాగాల్లో తారక్ తన సత్తా చాటుకున్నాడని, చిన్నతనంలోనే అతనిలోని ప్రతిభను గుర్తించిన సీనియర్ ఎన్టీఆర్ తారక్ ను తన ఒళ్లో కూర్చోపెట్టుకొని విజయతిలకం దిద్ది మరీ పరిశ్రమలోకి ఆహ్వానించారన్నారు. ఎంతమంది హీరోలు ఉన్నా ఎన్టీఆర్ అంటేనే తనకు ఇష్టమని స్పష్టం చేశారు. మహేష్ బాబు, అల్లు అర్జున్ కూడా మంచి నటులేనని, కానీ వారంతా ఎన్టీఆర్ తర్వాతే అన్నారు. ఎన్టీఆర్ పొట్టిగా ఉంటాడంటున్నారని, చంద్రమోహన్ కూడా పొట్టిగానే ఉండేవాడని, కానీ అతను అద్భుతమైన నటుడని, ఎవరికీ పోటీ కాలేదన్నారు.

కోట అభిప్రాయాన్నే పలువురు చెప్పారు మొదటినుంచి సినీ పరిశ్రమకు చెందినవారు కూడా కోట చెప్పిన అభిప్రాయాన్నే వ్యక్తం చేసేవారు. నటుడు అన్నతర్వాత అన్ని పాత్రలకు ప్రాణం పోయాలి. అలాగే అన్ని రసాలను అద్భుతంగా పోషించాలి. అటువంటివారు ప్రస్తుత తరంలో ఎవరూ లేరని కోట శ్రీనివాసరావు అభిప్రాయంగా ఉంది. కెమెరాను క్లోజప్ లో పెట్టి నటుడి హావభావాలను చూపించగలిగే దర్శకులెక్కడ ఉన్నారని, అలా పోషించే నటుడు ఎవరని కోట ప్రశ్నిస్తున్నారు. కోట శ్రీనివాసరావు అభిప్రాయంపై సామాజిక మాధ్యమాల్లో ఇతర హీరోల అభిమానులు ఇంత గొప్ప నటుడు ఇలా అనడం సరికాదని, అందరూ ఒకటే అనాలని కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ దేవర చిత్రం చేస్తున్నారు. ఈ సినిమాను సెప్టెంబరు 27వ తేదీన పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.

రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టండి

● దళిత మహిళ గుండమ్మ ను కిరాతకంగా ట్రాక్టర్ తో తొక్కించి చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

● తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న కెపిఎస్ నాయకులు

ఎమ్మిగనూరు,జూలై 15 (వార్తాప్రభ) : ఆదోని మండలం నాగనాధనహళ్ళి గ్రామం లోనీ అగ్రకులానికి కులానికి చెందిన రాగన్న భూమిని గుండమ్మ కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకొని సాగుచేసుకుంటుండగా, అగ్రకులాల భూమిని దళితులు కొన్నారన్న అక్కసుతో కులదురహంకారంతో, దళితులను చంపినా ఏమీ చేయలేరనీ అహంబావంతో రాగప్ప కుమారుడు శ్రీధర్ రెడ్డి, ఆయన అనుచరులతో కలిసి గుండమ్మను ఆమె భూమిలోనే ట్రాక్టర్ తో తొక్కించి దారుణంగా హత్య చేయడాన్ని, అలాగే కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని పెన్నపెరూరులో కదిరి ప్రభాకర్ పై వేడివేడి నూనె తో దాడి చేసిన కుల దురహంకారిపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఎమ్మిగనూరు మండల కమిటీ డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు తిమ్మన్న, చిన్నప్ప, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమల ఆంథోనీ లు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు జరిగిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని, దళితులపై రాష్ట్రంలో జరిగిన దారుణాలన్నింటిని చూసైన ప్రభుత్వం స్పందించి దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఆదోని మండలం నాగనాతనహళ్లి గ్రామంలో దళితులను ఏం చేసినా అడిగే వారేవరనే అహంభావంతో కిరాతకంగా ట్రాక్టర్తో తొక్కించి దళిత మహిళ బస్విని గుండమ్మ ను చంపడమంటే ఎంత అమానుష చర్యో అర్థమవుతున్నదని, అలాగే కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామంలో ప్రయాణంలో అలసిపోయి కళ్ళు తిరుగుతుండగా ఎదురుగా ఉన్న కట్టపై సేదతీరేందుకు కూర్చున్నటువంటి కదిరి ప్రభాకర్ పై కుల దురహంకారంతో అగ్రకులాల వారు వేడివేడి నూనెతో దాడి చేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దళితులపై దాడులు చేసిన దోషులను కఠినంగా శిక్షించక పోతే, మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృత్త మవుతాయని, కావున ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు యోహాన్, అరుణ్, దేవేంద్ర ,దేవదానం, గుంటప్ప, చిన్న దేవేంద్ర, ఆనందు, రాగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య పాఠశాల కు లక్షా 80 వేల రూపాయలు విరాళం అందించిన కామినేని కుటుంబ సభ్యులు

హనుమాన్ జంక్షన్,జూలై 15 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ నూజీవీడు రోడ్ లోని ఆదిత్య మూగ చెవిటి పాఠశాలకు కాకులపాడు మాజీ సర్పంచ్ కామినేని హరిబాబు కుటుంబ సభ్యులు సహాయం అందించారు. గత 20 సంవత్సరాలకు పైగా బదిరుల పాఠశాల నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న హరిబాబు కుమారుడు ఎన్ ఆర్ ఐ అశోక్ రాజకమల దంపతులు ఆదిత్య మూగ చెవిటి పాఠశాలను ఆదివారం స్వయంగా సందర్శించారు. విద్యార్థులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు మరో 80 వేల రూపాయలు విలువ చేసే ప్రొజెక్టర్, లాప్ టాప్ ను ప్రిన్సిపాల్ ఆకుల వెంకట రమణ కు అందించారు. రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి సూచించడంతో ఇవి అందించినట్లు దాతలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి కళ్యాణి మాట్లాడుతూ మహా తెలివి తేటలు కలిగిన ఇటువంటి దివ్యా%శీ%గా అనాధ బాలలను ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

విద్యాభివృద్ధికి లయన్స్ చేయూత..

హనుమాన్ జంక్షన్,జూలై 15 (వార్తాప్రభ) : ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో ముందుండే అంతర్జాతీయ సేవా సంస్థ ద్వారా విద్యాభివృద్ధికి చేయూత అందిస్తున్నామని అధ్యక్షుడు కళ్ళేపల్లి నారాయణరావు తెలిపారు. ఓగిరాల గ్రామంలోని 2 ఎంపీపీ స్కూల్ విద్యార్థులు హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మేడికొండ బుచ్చి బాపయ్య సహకారంతో 82 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు తదితర సామాగ్రిని సోమవారం అందజేశారు. తన స్వగ్రామంలో విద్యాభివృద్ధికి చేయూతనివ్వడంతోపాటు గ్రామాభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని మేడికొండ బుచ్చిబాపయ్య తెలిపారు. దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆటపాటల్లో మెరుగ్గా రాణించాలని స్థానిక నాయకులు కగ్గా డేవిడ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా క్యాబినెట్ సభ్యులు అక్కినేని శ్రీనివాస్ పణీంద్ర, నండూరి సత్య వెంకటేశ్వర శర్మ, గూడపాటి రత్నశేఖర్, మాకినేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల కతీతంగా యాదవుల సంక్షేమమే అఖిల భారత యాదవ మహాసభ ధ్యేయం - పీ.ఎం.కొండయ్య యాదవ్

పామర్రు,జూలై 15 (వార్తాప్రభ) : రాజకీయాలకతీతంగా యాదవ సంఘీయుల సంక్షేమమే ధ్యేయంగా అఖిల భారత యాదవ మహాసభ దేశ వ్యాప్తంగా పనిచేస్తుందని అఖిల భారత యాదవ మహాసభ జోనల్ అధ్యక్షులు పీఎం కొండయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీనివాస్ రెసిడెన్సీలో అఖిల భారత యాదవ మహాసభ పామర్రు నియోజక వర్గ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా అఖిల భారత యాదవ మహసభ గ్రామాలలో యాదవులను సంఘటితం చేసేందుకు "యాదవాభ్యుదయం"పేరుతో ప్రతి నెల తిరుపతిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అంగడాల పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహసభ వంద సంవత్సరాలు చరిత్ర కలిగి, దేశవ్యాప్తంగా బలంగా విస్తరించిన వ్యవస్థ అన్నారు. యాదవుల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధి కోసం శాఖా విభేదాల కతీతంగా అఖిల భారత యాదవ మహాసభ పనిచేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఎన్నికైన నాయకులు యాదవ సంఘీయులకు ఆత్మబంధువులుగా ఎదగవలసిన అవసరం ఉందన్నారు.అఖిల భారత యాదవ సభ జోనల్ జనరల్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధికి "విద్య" మూలమని, తమ పిల్లలు ఉన్నత విద్యావంతులయ్యే విధంగా తల్లిదండ్రులు, యాదవ యువత కృషి చేయాలన్నారు. పేద, మెరిట్ యాదవ విద్యార్థుల ఉన్నత విద్యా కోసం అవసరమైతే శక్తి మేర సహకరించే యాదవ పెద్దలు ఉన్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులు చదవలేని విద్యార్థులు ఉన్నత చదువుల కోసం తమను సంప్రదిస్తే తగు ప్రయత్నం చేస్తామన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ పామర్రు నియోజకవర్గ అధ్యక్షునిగా గొరిపర్తి నాగబాబు యాదవ్.. అఖిల భారత యాదవ మహాసభ జోనల్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో శ్రీ ముసిబోయిన సారధి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా పామర్రు నూతన కమిటీ ఏర్పాటు అయింది. పామర్రు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా గొరిపర్తి నాగబాబు ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా జొన్నలగడ్డ నాగ సురేష్ యాదవ్ (కపిలేశ్వరం), కోలుసు సుధాకర్ యాదవ్ (కారకంపాడు)లు, జనరల్ సెక్రెటరీగా శ్రీ భీమనబోయిన కొండలరావు యాదవ్ (కారకం పాడు),కోశాధికారిగా వీర్ల మద్ది రామయ్య (ఆవిరిపూడి), జాయింట్ సెక్రటరీగా శ్రీ లోయ వెంకటేశ్వరరావు యాదవ్ (ఐలూరు), ఆర్గనైజింగ్ సెక్రటరీగా డొక్కు వెంకటేశ్వరావు యాదవ్ (కారకంపాడు) లు ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా శ్రీ గోళ్ళ వినయ్ కుమార్ యాదవ్ (కపిలేశ్వరం), శ్రీ జొన్నల గడ్డ నాగేశ్వరరావు యాదవ్ (పెద్దమద్దాలి),శ్రీ కుందేటి తిరుమల వంశీ యాదవ్ (కురుమద్దాలి) శ్రీ పెద్ది బోయిన శ్రీనివాస్ రావు యాదవ్ (కొమరవోలు) శ్రీ గొరిపర్తి రవి కుమార్ యాదవ్(వెంట్ర ప్రగడ)లు ఎన్నికయ్యారు. త్వరలోనే పూర్తిస్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గం పాటు, మండల కమిటీలు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని నూతన కమిటీకి రాష్ట్ర నాయకులు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహసభ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీర్ల శ్రీరామ్ యాదవ్, జిల్లా నాయకులు పోల్లా రాజా యాదవ్, తోటకూర ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188